నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని మంత్రి సీతక్కకు వినతి



నవతెలంగాణ-నర్సంపేట

కొన్నేండ్లుగా విధులు నిర్వర్తిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన, స్త్రీ , శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క ను కోరారు. మంగళవారం నర్సంపేట పట్టణానికి వచ్చిన మంత్రి సీతక్కను రెండవ ఏఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు. 13 ఏండ్లుగా చాలిచాలనీ వేతనాలతో తీవ్ర పని భారం ఎదురైనా విధులు చేపడుతూ వచ్చామని తెలిపారు. కిందటి ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి మోసగించిందని వాపోయారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రెండో ఏఎన్ఎంల సమస్యలు నెరవేరుతాయని ఆశించి సహకారం అందజేశామన్నారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయడానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు చంద్రకళ, సుజాత, రజిత కవిత తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువ సమస్యను త్వరితంగా పరిష్కరించండి



నవతెలంగాణా-మట్టెవాడ

తెలంగాణ కాలనీలో మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖామంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 42వ డివిజన్‌లో తెలంగాణ కాలనీలను మంత్రి సందర్శించి క్షేత్రస్థాయిలో మురుగు కాలువ సమస్యను పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి కాలనీ మ్యాప్‌ను పరిశీలించి, అధికారులు, కాలనీవాసులతో సమస్య గురించి చర్చించారు. కాలనీలో మంజూరు చేసిన బిల్డింగ్ పర్మిషన్‌లను పున:పరిశీలించి, సమస్యను పరిష్కరించి పక్షం రోజుల్లో మురుగుకాలువ నిర్మాణ శంకుస్థాపనకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈకార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, సిటీ ప్లానర్ వెంకన్న, పట్టణ ప్రణాళిక ఇంజనీరింగ్, విద్యుత్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ రోబోటిక్ లైవ్ ఎక్సాటిక్ బర్డ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

నవతెలంగాణ-మట్టెవాడ/వరంగల్

అంతర్జాతీయ రోబోటిక్ -లైవ్ ఎక్సాటిక్ బర్డ్స్ ఎగ్జిబిషన్ ను వరంగల్ నగరంలో కొలువు తీరింది. ప్రజలకు మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా వివిధ దేశాలకు చెందిన రకరకాల పక్షులతో కూడిన రోబోటిక్ నమూనాల ఉన్న ఈ ఎగ్జిబిషన్‌ను నగరంలోని ఇస్లామీయ కళాశాల గ్రౌండ్లో సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రిబ్బన్ కటింగ్ చేసి ఎగ్జిబిషన్ ని అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు దోహద పడే పక్షులు, జంతువులను దేశం లోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించే రకరకాల వస్తువులు ఒకే వేదికపై ఏర్పాటు చేయడం నిజంగా గొప్ప విషయం అని నిర్వాహకులను అభినందించారు.ఈ ఎగ్జిబిషన్ ను నగర ప్రజలు సందర్శించి మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పొందాలని సూచించారు.ఈకార్యక్రమంలో నిర్వాహకులు అస్లాం నజీబ్ ఇమ్రాన్ , మేనేజర్లు రాజేంద్రప్రసాద్, ఫిరోజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్, కొక్కుల సతీష్,మండల సురేష్, సయ్యద్ వసీమ్,అజీజ్ మీర్జా నలోండ రమేష్,మీసాల ప్రకాష్, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


ప్రజా విజయం ప్రజలకే అంకితం: ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అవినీతి బీఆర్ఎస్‌కు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా విజయాన్ని ప్రజలకే అంకితం చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.. నెక్కొండలో ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి చేపట్టిన విజయోత్సవ సన్మాన కార్యక్రమం డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డిలు ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు.నెక్కొండ మండల పార్టీ తరుపున కాంగ్రెస్ శ్రేణులు నెక్కొండ తెలంగాణ తల్లి కూడలిలో ఘన స్వాగతం పలికి ఆర్అండ్‌బి అతిథి గృహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా తీర్పుతో మొదలైన కాంగ్రెస్ విజయాన్ని ప్రజలకు అంకితం చేస్తామని, ప్రజా, సంక్షేమాభివృద్ధి ధ్యేయంగా ఆరు గ్యారెంటీల అమలు చేసి తీరుతామన్నారు. ఇందిరమ్మ పాలన అందించే లక్ష్యంగా సంక్రాంతి నాటికి ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, సీనియర్ నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, ఉపసర్పంచ్ అశోక్, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, సింగం ప్రశాంత్,రామారపు శిరీషరాము,పొలిశెట్టి భానుప్రకాష్,మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు, సాయిక్రిష్ణ, మల్లయ్య, పెండ్లి రవి, శ్రీకాంత్, యూత్ మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దొంతిని రేషన్ డీలర్ల సంఘం, ఫీల్డ్‌అసిసెంట్ల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.

ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం: కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రజలకు చేరువగా పాలన అందించడానికి ప్రజా పాలన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్ట రేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, అశ్విని తానాజీ వాకాడేతో కలిసి ప్రజాపాలన గ్రామ,వార్డు సభల నిర్వహణకు జరిగిన సన్నహాక సమావే శంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారుల తో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచా యతీలో, మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రణాళిక బద్ధంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథ కాలకు సంబంధించిన దరఖాస్తులను డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన గ్రామ, వార్డు సభ లను కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వ ర్యంలో రెండు బందాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి బందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి, ప్రతిరోజు ప్రతి బందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షెడ్యూ ల్లో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.ఈ సమావేశంలో వరంగల్ రెవెన్యూ డివిజన్ అధికారి వాసు చంద్ర, జెడ్పీ సీ.ఈ.ఓ. రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ధరణిపై శ్వేతపత్రం: ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి





ఖబ్జా అయిన ప్రభుత్వ భూములను వెలికి తీస్తాం

28 నుండి జనవరి 6 వరకు జరిగే 'ప్రజాపాలన'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

: త్వరలో ధరణిపై శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం సాయంత్రం హన్మకొండలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజాపాలన' కార్యక్రమాలకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఖబ్జా అయిన ప్రభుత్వ భూములను వెలికి తీస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు 'ప్రజాపాలన'ను నిర్వహించనున్నామని, ఇందులో ప్రతి కుటుంబం వారికి అవసరతలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని, వారికి ఇచ్చే రశీదు భూమి కంటే విలువైనదని తెలిపారు. మండల, గ్రామస్థాయిలో ప్రతిరోజు రెండు గ్రామాలను అధికారుల బృందాలు సందర్శించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి రశీదులు ఇస్తాయన్నారు. ఎన్నికలకు ముందు పేదవాడి గుమ్మం ముందుకు ఇందిరమ్మ పాలనను తీసుకొస్తామని చెప్పామని, ఇందులో భాగంగానే ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సీఎం, మంత్రులు ప్రమాణం స్వీకరించగానే హామినిచ్చిన మేరకు 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను అమలు చేశామన్నారు.

మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ

రాష్ట్ర ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయనుందని, ఇందులో పౌరసంబంధాల శాఖ సిబ్బంది నియామకాలు కూడా వుంటాయన్నారు. ఉచిత బస్సు ప్రయాణం విషయంలో ఆటో కార్మికుల ఆందోళనను అర్థం చేసుకున్నామని, త్వరలో పరిష్కరిస్తామన్నారు.

గతంలో పేరుకే మంత్రులు

గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులు పేరుకే మంత్రులని, పాలనలో ఆ కుటుంబం నుండి ఆదేశాలిస్తేనే మాట్లాడారు తప్పా స్వేచ్ఛగా ప్రజల అభిప్రాయాల మేరకు మంత్రులు నడుచుకోలేదన్నారు. గత తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇన్‌ఛార్జి మంత్రులు లేరన్నారు. గత పాలనలో అధికారులకు, ప్రజలకు స్వేచ్ఛ లేదన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక కలెక్టర్లు, ఎస్పీలు స్వేచ్ఛగా వారి ఆలోచనలు చెప్పేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అవకాశమిచ్చారన్నారు. కుట్రలు పన్ని, ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు ఇందిరమ్మ పాలన తెచ్చారన్నారు. ధన తెలంగాణను గత ప్రభుత్వం అప్పుల తెలంగాణగా మార్చిందన్నారు. రూ.6.71 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో పడేయ్యాలని బిఆర్ఎస్ నేతలు కోరినా, ప్రజలు కాంగ్రెస్‌పై విశ్వాసంతో మమ్మల్ని దీవించారన్నారు.

మిగిల్చిన ఆస్తులు కుంగిన బ్యారేజీలే..

శాసనసభ సమావేశాల్లో రూ.6.71 లక్షల కోట్ల అప్పులు చేశామని బిఆర్ఎస్ నేతలు అంగీకరించారని, ఆస్తులు సృష్టించామని చెబుతున్న వారి ఆస్తులు కాళేశ్వరంలో కుంగిన బ్యారేజీలు మాత్రమేనన్నారు. ఒక బ్యారేజీ 200 మీటర్లు కుంగితే, మరో బ్యారేజీకి పగుళ్లు వచ్చాయన్నారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశమిచ్చినా, బయట పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేయడంలోని ఆంతర్యం ఏమిటీ ? అని ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని వారి అవసరాల మేరకే విధాన నిర్ణయాలుంటాయని స్పష్టం చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతిపక్ష నేతలు కూడా పాల్గొని నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేయాలని కోరారు.

తప్పులుంటే రాయండి : మంత్రి కొండా సురేఖ

పాలనలో తప్పులుంటే రాయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. మీడియాపై గతంలో లాగా నిర్బంధాలుండవన్నారు. మా వైపు తప్పులు వెలికితీస్తే సరిదిద్దుకొని ప్రజలు మరింత మెరుగైన పాలన అందించడానికి అవకాశముంటుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు సమిష్టిగా సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటారని, అందరిని అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజాపాలనపై ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి మరింత పకడ్బందీగా అమలు చేయనున్నామన్నారు. మేం బేషిజాలకు పోమని, విలువైన సలహాలు ఇవ్వాలని మంత్రి మీడియా ప్రతినిధులను కోరారు.

బిఆర్ఎస్ స్వేదపత్రం అవినీతిపత్రం : మంత్రి సీతక్క

బిఆర్ఎస్ పార్టీ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్‌లో ఆవిష్కరించిన స్వేదపత్రం వారి అవినీతి పత్రమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 130 ఏండ్ల చరిత్ర వున్న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన డిసెంబర్ 28 చారిత్రక దినమని, అదేరోజున సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు. ఎన్నో సవాళ్లు, సంక్షోభాలను అధిగమించి కాంగ్రెస్ పార్టీ ప్రజలను పాలననందించిందని, తెలంగాణను ఏర్పాటు చేశాక పదేండ్లకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. పదేండ్ల అధికారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులు, ప్రజల త్యాగాలను నిర్వీర్యం చేసిందన్నారు. విలేకరుల సమావేశంలో విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కె.ఆర్ నాగరాజు, పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి. ప్రావీణ్య, శశాంక, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ షేక్ బాషా, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, అశ్విని తానాజీ, పర్మర్ పింకేశ్వర్ లలిత్‌కుమార్, శ్రీజ, ఎస్పీలు సంగ్రామ్‌సింగ్ జి. పాటిల్, గౌస్ ఆలం, కిరణ్ ఖారే తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకుల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొండా సురేఖ

తూర్పులో 278 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వరంగల్

నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర అటవీ, పర్యా వరణ, దేవదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పలు డివిజన్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు 278 చెక్కులు, రూ.2 కోట్ల 78 లక్షల 38 వేల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచుల పాలిట వరమని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామ మని, గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే అప్పు చేసి పెళ్లి చేయా ల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ఆడపిల్లల తల్లిదండ్రుల భరోసాతో మనో ధైర్యంతో బతకవచ్చని చెప్పారు. ఈకార్య క్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు పరుచుటకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నా రు. పెండింగ్లో ఉన్న చెక్కులు వీలైనంత త్వరలో మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందరికి సమాన న్యాయం చేయడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నామని మంత్రి చెప్పారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల ఆశీస్సులతో మంత్రిగా రావడం చాలా



గర్వకారణమని చెప్పారు. తెలం గాణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీల అమలుల కార్య క్రమం వేగంగా ముందుకు పోతున్నామని, ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన కొనసాగుతుందని, ఈ 6 గ్యా రంటీల అవసర మైన మీ సమస్యలపై అధికారు లు గ్రామాలలో నిర్వహించే గ్రామసభల ద్వా రా దరఖాస్తులు ఎప్పుడు స్వీకరిస్తారో చాటింపు ద్వారా తెలియజేస్తారని, ఆ గ్రామ సభలో తీసు కున్న దరఖాస్తుల ఆధారంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్లు మరు పల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన, కావేటి కవిత, చింతాకుల అనిల్, సురేష్ జోషి, గుండేటి నరేందర్, తహసిల్దార్లు ఇక్బాల్, తదిత రులు పాల్గొన్నారు.

అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ పై అవగాహన అవసరం: ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-వరంగల్

అభయహస్తం గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ పై అవగాహన అవసరమని వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభి ప్రాయపడ్డారు. మంగళవారం ములుగు రోడ్ సమీపం లోగల వెంకటేశ్వర గార్డెన్స్ వేడుకల మందిరం లో ప్రగతి పథం, సకల జన హితం, ప్రజా ప్రభుత్వం పేరు తో ప్రజా పాలన నిర్వహణ పై బల్దియాకు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి నిర్వహణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు శాసన సభ్యులు కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీ లను అమలు చేసే దిశ లో భాగం గా ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమ విధి విధానాల పై అధికారులు, సిబ్బంది కి పూర్తి అవగాహన ఉండా లన్న ఉద్దేశ్యం తో ఇట్టి సమావేశం ఏర్పాటు చేయ డం ముదావహం అని, ఇటీవల నూతనంగా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ నగరాన్ని హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని, కీ.శే వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇట్టి పథకాలకు అంకురార్పణ జరిగిందని, పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అర్హులకు అందే లా చూడాలని, ముఖ్యమంత్రి ఇట్టి పథకాలను ఉద్యోగులు సమర్థవంతంగా ప్రజలకు అందేలా చూస్తారని విశ్వాసం వ్యక్తం చేసినట్లు ఎం ఎల్ ఏ గుర్తుచేశారు.అంతకుముందు కమీషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా పాలన కార్య క్రమ లక్ష్యాలను వివరిస్తూ బల్దియా వ్యాప్తం గా ఈనెల 28 నుండి జనవరి 6, వరకు (సెలవు రోజులైనా డిసెంబర్ 31, జనవరి 1మినహా)66 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరు గుతుందని, సూచించిన 5 పథకాలకు కుటుంబానికి ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని అందు లోనే అన్ని అంశాలు పొందుపరచి ఉంటాయని, నేడు (బుధవారం)ముఖ్యమంత్రి చే దరఖాస్తు పత్రం ఆవిష్కరించబడుతుందని, ప్రతి దరఖాస్తు కేంద్రంలో దరఖాస్తు దారుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దరఖాస్తు దారుల సౌలభ్యం కోసం రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి లను) అందు బాటులో ఉంచడం జరుగుతుందని, హనుమకొండ జిల్లా పరిధి లోని 34 వార్డులలో, వరంగల్ జిల్లా పరిధికి సంబంధించి 32 వార్డులలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరు గుతుందన్నారు. స్వీకరించిన దరఖాస్తు లను వరుస క్రమం ఆధారంగా రిజిస్టర్ లో పొందు పరచాలని తెలిపారు.ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్సీలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి: జర్నలిస్టు సంఘాలు

నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించి, ఫించన్ ఇవ్వాలని, అదేవిధంగా జిల్లాలో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆర్ లెనిన్ తదితరులు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. మంగళవారం హన్మకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జర్నలిస్టు సంఘాలు వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చాయి. జిల్లాలో వైఎస్ ప్రభుత్వ హయాంలో రెండు సొసైటీలకు భూములను కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చినా, నేటికీ ఆ భూములు జర్నలిస్టులకు అందలేదని, కొంత భూమి కబ్జాకు గురైందని వివరించారు. వీటి సమస్యకు ప్రత్యేక సమావేశానికి సమయమివ్వాలని కోరారు. సమాచార, పౌర సంబంధాల శాఖలో సిబ్బందిని నియమించడమే కాకుండా వారికి వాహనాలు సమకూర్చాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై సమావేశం పెట్టడానికి మంత్రి అంగీకరించారు. తొలి ఏడాదిలోనే భర్తీ చేసే 2 లక్షల ఉద్యోగాల్లో సమాచార, పౌరసంబంధాల శాఖ



సిబ్బంది నియామకాలు కూడా వున్నాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జర్నలిస్టులు మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛమందించి శుభాకాంక్షలు తెలిపారు.

పెరిగిన నేరాలు..7.71 శాతం పెరుగుదల

ఎన్నికలు ప్రశాంతం..

పెరిగిన అత్యాచారాలు..వైట్‌కాలర్ నేరాలు

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం: సీపీ అంబర్‌కిషోర్‌ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి:



వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 2023 సంవత్సరంలో నేరాలు 7.71 శాతం పెరిగిందని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. మంగళవారం ఉదయం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంవత్సరాంత నేరాల వివరాలను ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపనున్నట్లు స్పష్టం చేశారు. ఇండ్ల తాళాలు పగులకొట్టి చేసే దొంగతనాలు 47.74 శాతం పెరిగాయన్నారు. ఈ ఏడాది అత్యాచారాలు సైతం పెరిగాయన్నారు. ఆయుధాలతో బెదిరించి, భయపెట్టి చేసే డెకాయిటీలు 33 శాతం తగ్గడం గమనార్హం. హత్యలు 7.7 శాతం పెరిగ్గా, అత్యాచారాలు మాత్రం 36.3 శాతం పెరిగాయి. మోసాలు 33 శాతం పెరిగాయి. ఫైనాన్షియల్ కేసులు పెరిగాయి. గత ఏడాది 631 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 1,095 కేసులు నమోదు కావడం గమనార్హం.

పెరిగిన రోడ్డు ప్రమాదాలు

ఈ ఏడాదిలో రోడ్డు ప్రమాదాలు 32.8 శాతం పెరిగాయి. గత ఏడాది రోడ్డు ప్రమాదాలు 1,149 జరగ్గా, ఈ ఏడాది 1,526 రోడ్డు ప్రమాదాలు సంబవించాయన్నారు. గతంలో రోడ్డు ప్రమాదాల్లో 438 చనిపోతే, ఈ ఏడాది 487 (11.18 శాతం) జరిగాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గత ఏడాది 1,118 మంది గాయపడితే, ఈ ఏడాది 1,361 (21.73 శాతం) మంది గాయపడ్డారన్నారు. ఎంవి ఆక్టు కేసులు గణనీయంగా అంటే 58.10 శాతం తగ్గాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు సైతం 39.7 శాతం తగ్గాయి.

మహిళలపై పెరిగిన నేరాలు

వరంగల్ పోలీసదు కమిషనరేట్‌లో మహిళలపై 18 శాతం కేసులు పెరిగాయి. గత ఏడాది మహిళలపై జరిగిన నేరాలు 1,435 కాగా, ఈ ఏడాది 1,705 నేరాలు జరిగాయి. వరకట్న చావులు ఈ ఏడాది 20 (6 శాతం), వేధింపుల కేసులు 648 (71) శాతం పెరిగాయి. అత్యాచారాలు 184 (49 శాతం) జరిగాయి. పోక్సో కేసులు 209 (48 శాతం) నమోదయ్యాయి. కిడ్నాప్‌లు 145 (-31 శాతం) నమోదు కాగా, లైంగిక వేధింపులు 395 (91 శాతం) కేసులు నమోదయ్యాయి.

పేద ప్రజల హక్కుల సాధనకై పోరాడుదాం

నవతెలంగాణ-వరంగల్/మట్టెవాడ



పేద ప్రజల హక్కుల సాధన కోసం పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ 99వ వార్షికోత్సవం సందర్భంగా సోమ వారం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా మీదుగా పోచమ్మ మైదానం వరకు 99 మీటర్ల ఎర్ర జెండాతో ప్రదర్శన నిర్వహించారు అనంతరం సీపీఐ నాయకులు కేక్ కట్ చేసి వార్షి కోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోచమ్మ మైదానం కూడలి లో జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీని వాసరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం రాకముునుపు 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో డిసెంబర్ 26న ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక కుట్ర కేసులు ఎదుర్కొని, లక్షలాదిమంది ప్రాణ త్యాగాలతో,ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి భారతదేశానికి స్వాతం త్ర పోరాటం పాల్గొన్న ఘనత సీపీఐ దే నని అన్నా రు. సీపీఐ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కూడు, గూడు లేనటువంటి నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా ముందు ఉంటుందని అన్నా రు. . నేడు పాలకవర్గాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు కొనసాగిస్తూ నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐ అని వారు తెలిపారు. పేద ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వాల పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స రవీందర్, దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, గుండె బద్రి , జన్ను రవి, గోవర్ధనా చారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, నాయకులు ఎండీ అక్బర్ పాషా, ఓర్సు రాజు, పరికిరాల రమేష్, ఎండీ యాకూబ్‌లు పాల్గొన్నారు.

ప్రజా పరిపాలన అమలుపై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలుపై మంగళవారం సమీక్ష జరిగింది. ఈనెల 28వ తేదీ నుండి జరుపతలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తమ తమ మండలాలలోని స్థానిక తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమన్వయం చేసుకొని ఆశ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు, వైద్యాధికారులు వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించాలని పేర్కొన్నారు. ఈసమీక్షా సమావేశంలో జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, వాణిశ్రీ, డాక్టర్ హిమబిందు, ఆరోగ్యశ్రీ మేనేజర్ విక్రమ్, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నమనేని జగన్ మోహన్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు పుట్టిన రోజు సందర్భంగా శాలువా కప్పి పుష్ప గుచ్ఛం తో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి అంజద్ అలీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్, రాజేష్ కుమార్‌గౌడ్, సంజీవరెడ్డి, హరిప్రసాద్, అన్వర్‌హుస్సేన్, హసన్, నాగనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సామ్యూల్, కార్యదర్శి పెద్ది ఆంజనేయులు, కోశాధికారి అజహర్ షరీఫ్, ఏ.రాంచందర్ రావు, రాజేష్‌కుమార్, మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ఆసనాల శ్రీనివాస్, సాయిరాజ్, సుధీర్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీంద్ర, పాక శ్రీనివాస్, సారంగపాణి, ప్రవీణ్ కుమార్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు హాజరు అయ్యారు.



ప్రభుత్వంతో సత్సంబంధాలతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-సుబేదారి


ప్రభుత్వంతో సత్సంబంధాలతో ముందుకు సాగాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో 33 జిల్లాల తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్- గెజిటెడ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండమల్ల రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించి, రాష్ట్ర సంఘాన్ని ఎన్నుకొనుటకు అన్ని విధాల అన్ని జిల్లాల సభ్యులతో చర్చించి, మరోసారి సమావేశమై రాష్ట్ర సంఘాన్ని ఎన్నుకొనుటకు గాను ఈ సమావేశంలో తీర్మానించడమైనదన్నారు. ఈసంఘాన్ని అన్ని జిల్లాలలో బలోపేతం చేసి రాష్ట్ర సంఘం ప్రభుత్వంతో సత్సంబంధాలు పెంచుకొని ముందుకు సాగాలని అందరూ అన్ని జిల్లాల సభ్యులు ఏకస్తులై ముక్తకంఠంతో చర్చించి తీర్మానించి ఆమోదించనైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కోశాధికారి మార్త కృష్ణ స్వామి, ఉపాధ్యక్షులు మహమ్మద్ సలీం, జనగామ జిల్లా అధ్యక్షులు మట్టపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరావు, కార్యదర్శి మహమ్మద్ ఖదిరమద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పట్టాల విజయబాబు, కార్యదర్శి మహమ్మద్ గౌస్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎం.శేఖర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణప్రసాద్, సంఘ సభ్యులందరూ హాజరై రెవెన్యూ నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలపై అధికారులతో సమన్వయంగా ఉంటూ సాధించుకుంటామని ఏసభ్యునికి ఉద్యోగ పరమైన సమస్యలు, ఏఅధికారితో ఎదురైనా వెంటనే ఆఅధికారితో మాట్లాడి పరిష్కరించుటకు సంఘం సిద్దంగా ఉందన్నారు. ఏ ఉద్యోగి కూడా అధైర్యపడవద్దని, మంచి విశ్వాసంతో పనులు చేసుకుంటూ ముందుకు వెళుతామన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో స్థానిక ఎంపీడీవో జవహర్ రెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన, గ్రామ సభల నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 9 రోజులలో నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమాలను ప్రత్యక్షంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అంగన్‌వాడీ ఆశా కార్యకర్తల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమన్ని ప్రజా సేకరణను నిశితంగా రికార్డుల్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కె కరుణాకర్ రెడ్డి, జడ్పిటిసిలు పి.శ్రీలత సత్యనారాయణ, చాడ సరిత, ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, సీఐ శ్రీధం రావు, సర్పంచ్‌లు మునిగేల రాజు, పెసర రమేష్, అన్నమ్మ సరిత, శోభ, మంజుల కిష్టయ్య, ఎంపీటీసీలు బొడ్డు శోభ, కోలిపాక వనమాల, శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కామారానికి బస్సు సర్వీసును పునరుద్ధరించండి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కామారం గ్రామానికి బస్సు సర్వీసు లేక ప్రజలు నానా ఇబ్బం దులు పడుతున్నారు. నర్సంపేట నియోజకవర్గం లో ఉన్నప్పుడు ఈ గ్రామానికి బస్సు నాలుగు ట్రిప్పులు వచ్చి వెళ్ళేది. నర్సంపేట నియోజకవర్గానికి అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చొరవ తో బస్సు గ్రామానికి వస్తుండేది. నర్సంపేట నియోజకవర్గం నుండి కామారం గ్రామం పరకాల నియోజకవర్గంలో కి రావడంతో గ్రామానికి బస్సు రాకుండ పోయింది. హనుమకొండ జిల్లా కేంద్రానికి, మండలానికి పోవాలంటే ప్రజలు నడిచి వెళ్ళాక తప్పదు. స్కూల్ పిల్లలు రోజు బడికి పోవాలంటే నడిచి వెళుతున్నారు. మహిళలు గ్రామానికి వచ్చే బంధువులతే గ్రామానికి రావాలంటేనే భయపడుతున్నారని ప్రజలు అంటున్నారు. పరకాల ఎమ్మెల్యే గా మళ్ళీ మాకు రేవూరి రావడం వల్ల గ్రామ ప్రజలు మా ఊరికి బస్సు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రేవూరి మా గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా మాగ్రామానికి బస్సు సర్వీసు నడిచేటట్లు చూడాలని ఎమ్మెల్యేకు పత్రిక ముకంగా మొర పెట్టుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం మేము పొందలేకుండా పోయిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి కొండా సురేఖకు టీఎన్‌జీవోస్ అభినందనలు





నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖను కలిసి పెద్ద ఎత్తున సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ఉద్యోగులు పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కొరకు మంత్రితో కలిసి పనిచేస్తామని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా పని చేస్తామన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం మంత్రి కృషి చేస్తారన్న నమ్మకం మాకు ఉందన్నారు. ఈసందర్భంగా టీఎన్‌జీఓస్ నేతలు మంత్రిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, రాము నాయక్, లక్ష్మిప్రసాద్, జిల్లా నేతలు సురేష్, పావని, కళ్యాణి, సలీం, రాజేష్ ఖన్నా, శ్రీనివాస్, రాజీవ్, అనూప్, రమంజానేయులు, అలీ, మెహబూబ్, పైడి రాజు, అశోక్, మల్లేశం, రమేష్, శివ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖకు టీజీవో శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీవో) ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. మంత్రి కొండా సురేఖను మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ అధ్వర్యంలో ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు, హనుమకొండ వరంగల్ జిల్లాల కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పూల మొక్క అందజేసి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలన్నింటిని గెజిటెడ్ అధికారులు ప్రజల వద్దకు తీసుకుపోతారని, అహర్నిశలు కృషి చేస్తామని అందుకు టీజీవో సంఘం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అజహర్ షరీఫ్, హనుమకొండ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్‌కుమార్, ఆస్నాల శ్రీనివాస్, మాధవరెడ్డి, డాక్టర్ శ్రీధర్, సాయి రాజ్, సుధీర్, యాజ్దాని, డాక్టర్ విక్రమ్‌లు పాల్గొన్నారు.

మెపా రాష్ట్ర కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(మెపా) తెలంగాణ రాష్ట్ర కార్యాలయం హనుమకొండ లోని విజయ టాకీస్ ఎదురుగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ఆసుపత్రి పైన మంగళవారం ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన ముదిరాజ్ జాతి అభివృద్ధి విద్యా ఉపాధి అవకాశాలతో సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌ల అభ్యున్నతి కోసం సామాజిక దక్పథంతో బీసీ-డి నుండి బీసీ-ఏకు రిజర్వేషన్ కల్పించే ఆకాంక్ష ను నెరవేర్చేందుకు జిల్లా శాసనసభ్యులు సహకరించాలని ఆయన కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ముదిరాజ్ జాతి సర్వోన్నతికై తమ సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఈసందర్భంగా హామీ ఇచ్చారు. గడిచిన ప్రభుత్వంలో రాష్ట్రంలోని ముదిరాజ్‌లను కేవలం ఓటుబ్యాంకుగా వాడుకున్నారని వారి సంక్షేమాన్ని విస్మరించి రాజకీయంగా లబ్ధి పొందారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కులాలకు, మతాలకు సముచిత స్థానాన్ని కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు నూతన ప్రణాళికల ద్వారా ఆదుకుంటామని ఈసందర్భంగా స్థానిక శాసనసభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈపీఏ వ్యవస్థాపక సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు రేగుల మొగిలి, గట్ల శ్రీనివాస్, అల్లం వేణు మాధవ్, పెడం మధుసూదన్, రాష్ట్ర ట్రెజరర్ బుర్ర సంపత్, అశోక్, రవీందర్, గోనెల భిక్షపతి, సాంబరాజు, రమాదేవి, సంగీత, శ్రీనివాస్, కృష్ణ స్వామి, లలిత తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం

నవతెలంగాణ-కాజీపేట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వారి మాతృ సంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో పాలన కొనసాగిస్తూ అసమానతలను పెంచి పోషిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం చుక్కయ అన్నారు. కాజీపేట మండల సీపీఎం పార్టీ స్టడీ సర్కిల్ మండల కమిటీ సభ్యుడు జంపాల రమేష్ అధ్యక్షతన ఆర్‌ఎస్‌ఎస్ లోతుపాతులు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య పలు అంశాలపై బోధించారు, అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన మాతృ సంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో పాలన కొనసాగిస్తూ అసమానతలను పెంచి పోషిస్తుందని. అసత్యపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి, నల్ల డబ్బులు వెలికి తీయకపోగా ప్రజలను మరింత అప్పుల్లో కూరుకుపోయే విధంగా పాలన కొనసాగిస్తున్నారు. రాబోవు కాలంలో లౌకిక ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని కుల మతోన్మాదాలకు వ్యతిరేకంగా, ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కోసం బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని అందుకు సిపిఎం పార్టీ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు భాగ్యలక్ష్మి, శిరీష, ఉమా, విమల, సుజాత, లక్ష్మి, జస్వంత్, దండు దయాకర్, శ్రీకాంత్, రేణుక, అనుష, రమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

ఈనెల 28 నుంచి కేయూలో 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్' సదస్సు



కేయూలో మూడు రోజుల పాటు నిర్వహణ
ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయం వేదికగా 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు జరుగనుంది. డిసెంబరు 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే సదస్సుకు కేయూ వేదిక కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ చరిత్ర లో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జరగడం ఇది రెండోసారి, గతంలో 1993లో కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బొబ్బిలి, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ సమర్థవంతమైన నాయకత్వంలో ఇండియన్ హిస్టరీ సదస్సు విజయవంతంగా జరగడం మేము గుర్తు చేసుకుంటున్నామన్నారు. సదస్సుకు దేశ, విదే శాల నుంచి సుమారు 2 వేల మంది చరిత్రకారులు హాజరుకానున్నారు. దేశంలోని కళాశాలల విద్యలో చరిత్రను ప్రోత్సహించడం, రచనలను ప్రోత్సహించడం, చారిత్రాత్మకమైన స్మారక చిహ్నాల పరిరక్షణ వంటివి ఈసంస్థ ప్రధాన ఉద్దేశ్యాలలో ముఖ్యమై నవి. వేలాది మంది చరిత్రకారులు హాజరై తమ. పరిశోధన పత్రాలు సమర్పిస్తారు. వీటిలో ప్రామాణికమైన పరిశోధన పత్రాలు క్రమం తప్పకుండా ప్రచురిస్తోంది. ఈ ఏడాదిలో జరిగే 92వ ఇండియన్: హిస్టరీ కాంగ్రెస్ సదస్సుకు వరంగల్ కాకతీయ యూనివర్సిటీ వేదికగా నిలుస్తోంది. డిసెంబరు 28న ఉదయం 10 గంటలకు కేయూ పరిపాలన భవనంలోని సెనెట్ హాల్లో 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు ప్రారంభం కానుంది. సదస్సుకు దేశ, విదేశాల నుంచి వచ్చిన అతిరథ మహారథులు సమక్షంలో జనరల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఆతిధ్య ముఖర్జీ అధ్యక్ష ప్రసంగంతో సదస్సు ప్రారంభమవుతుంది. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు మూడు రోజులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆరు విభాగాలుగా కొనసాగుతోంది. ఆయా అంశాలపై పరిశోధకులు సమర్పించి పరిశోధన పత్రాలపై విష య నిపుణులతో గ్రంథ రూపంలో ప్రచురిస్తారు. ఆరు విభాగాల్లో 45 ఏళ్ళు మించని పరిశోధకులు సమర్పించి పరిశోధన పత్రాలలో ఆరు ఉత్తమ పరి శోధన పత్రాలను ఎంపిక చేసి బహుమతులు అంది స్తారు. చరిత్రకారులు, పరిశోధ కులకు కేయూ క్యాంపస్‌తోపాటు హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లోని లాడ్జీల్లో వసతి ఏర్పాట్లు పూర్తి చేశారు. క్యాంపస్‌లోని గర్ల్స్ హాస్టర్స్, బాయ్స్ హాస్టళ్లను సిద్ధం చేశారు అలాగే కామన్ మెస్‌లో భోజన ఏర్పాట్లు పూర్తి వేశారు. మూడు రోజుల ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ పండుగకు కేయూ అడి టోరియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేశారు. చరిత్ర విభాగం విద్యార్థులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అలాగే పోలీసులను బందోబస్తుగా ఏర్పాట్లను పర్యవేస్తు న్నారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలి



నవతెలంగాణ-శాయంపేట

పంచాయతీ కార్యదర్శులు విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో మంగళవారం ప్రజాపాలనపై అవగాహన సదస్సు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ పాల్గొన్నారు. సమావేశానికి పెద్దకొడపాక, వసంతాపూర్, నరసింహులపల్లి, గోవిందాపూర్, సూర్య నాయక్ తండ, ఆరేపల్లి, సాధోనిపల్లి, నూర్జహాన్పల్లి, మైలారం గ్రామాల సర్పంచులు హాజరు కాగా, శాయంపేట, పత్తిపాక ఎంపీటీసీలు బాసాని చంద్రప్రకాష్, గజ్జి ఐలయ్య మాత్రమే హాజరయ్యారు. అవగాహన సదస్సుకు సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు అధికారులు సమాచారం ఇవ్వలేదని పెద్దకోడపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం లేకపోవడంతోనే కొద్దిమంది హాజరయ్యామని తెలిపారు. ప్రజాపాలన గ్రామ సభలకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులకు సపోర్టుగా ఉండి పనిచేయాలన్నారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అడిగిన సందేహాలకు స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ నివృత్తి చేశారు.

రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



నవతెలంగాణ-హనుమకొండ

ప్రశ్నించే విపక్షాల గొంతు నొక్కుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 99వ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలో భారీ ప్రదర్శన, సభ నిర్వహించారు. స్థానిక వెయ్యి స్థంభాల దేవాలయం నుండి చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం నేరేళ్ల వేణు మాధవ్ ఆడిటోరియంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు దాసోహమయిందన్నారు. మోడీ ప్రభుత్వం నియంతృత్వ , ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నించిన విపక్షాలు, మేధావులు, కవులు, కళాకారులపై కక్ష గట్టి అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించిన స్ఫూర్తితో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కూడా గద్దె దించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, మెరుగైన విద్య వైద్యం అందాలంటే పేదవాడి రాజ్యం రావాలని, అందుకు దేశంలో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమన్నారు. ఈసభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు మండ సదాలక్ష్మి ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, నకీర్త ఓదెలు, మునిగాల భిక్షపతి, కొట్టెపాక రవి, భాషబోయిన సంతోష్, మాలోతు శంకర్, కామెర వెంకట రమణ, జక్కు రాజుగౌడ్, కండె నర్సయ్య, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

బాధిత కుటుంబానికి రూ.లక్ష ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కును ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం అంద జేశారు. మండల కేంద్రానికి చెం దిన షేక్ ఫరీద్ వివిధ అనా రోగ్య కారణాలతో కొద్ది నెలల క్రితం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందగా పెద్ద మొత్తంలో ఖర్చు కాగా వారి కుటుంబ సభ్యులు ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ ని సంప్రదించగా వారు స్పందించి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వారు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.లక్ష మంజూరు చేయించి అట్టి చెక్కును మంగళవారం హనుమకొండలోని వారి నివాసంలో లబ్దిదారుడికి అందించారు.

ఈనెల 28 నుండి ప్రజా పాలన గ్రామసభలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న అప్పయ్యపల్లి, హుస్సేన్ పల్లి, ఆరేపల్లి, నరసింహులపల్లి, 29న ప్రగతిసింగారం, గట్లకానిపర్తి, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి, 30 న గోవిందాపూర్, కొత్తగట్టుసింగారం, నేరేడుపల్లి, జనవరి 2న జోగంపల్లి, కొప్పుల, 3 న తహరాపూర్, సూరంపేట, శాయంపేట, 4 న పత్తిపాక, రాజుపల్లి, సాధోనిపల్లి, 5న పెద్దకోడపాక, గంగిరేణిగూడెం, సూర్యనాయక్‌తండ, 6న మైలారం, వసంతపూర్ గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలకు తహసిల్దార్ సుభాషిని, ఎంపిఓ రంజిత్ కుమార్ టీమ్ లీడర్ గా వ్యవహరిస్తారని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యా హ్నం 2 నుండి 6 గంటల వరకు ప్రతి బృందం రెండు షిఫ్టులలో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా పాలకుర్తి ఎమ్మెల్యే

- 1,88,888 విరాళాన్ని అందజేసిన యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ చేస్తున్న కృషికి పాలకుర్తి ఎమ్మెల్యే అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలని ఆకాంక్షతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మంగళవారం కాంగ్రెస్ పార్టీకి 1,88,888 రూపాయలను చెక్కు రూపేనా విరాళంగా అందజేశారు.ఈసందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఇటీవలే తెలంగాణలో జరిగిన సాధారణ ఎన్నికల్లో తనకు బీఫామ్ అందజేయడంతో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన గుర్తింపుకు గర్వపడుచున్నానని, కాంగ్రెస్ పార్టీకి తన వంతు సహాయంగా విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయం



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన రాపాక విజయలక్ష్మి మృతి చెందడంతో మంగళవారం రాపాక నాగరాజు సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు 15 కిలోల నూనె నిత్యవసర సరుకులను అందజేశామని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాతల సహకారంతో మృతుల కుటుంబాలతో పాటు పేదలను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు దాతలు తోడ్పాటు నందించి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి జీడి హరీష్, వర్రే కుమార్, రాపాక శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి : సీపీఎం

నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం చిలుముల్ల భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల ఆకాంక్షలను నూతన ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆరు గ్యారంటీల అమలు సమగ్రంగా పారదర్శకంగా అమలు పరచాలని కోరారు. ప్రజాస్వామ్య రక్షణకు పాటుపడాలని నిరంకుశ తత్వంతో పాలన కొనసాగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన సాగాలన్నారు. గ్రామాలల్లో అనేక సమస్యలు పేరుకపోయి నిర్వీర్యం అయ్యాయని, తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. సీపీఎం ఓట్లు సీట్లతో పని లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని గ్రామాలలో ఉన్న సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో సీపీఎం శ్రేణులు ముందు వరుసలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, దైద రాములమ్మ, కుర్ర ఉప్పలయ్య, మంద మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



మా పిల్లల భవిష్యత్తును కాలరాయకండి

- బీఎన్ఆర్‌కేఎస్ అధ్యక్షులు శోభన్ బాబు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మేము కడుపు కట్టుకొని మాపిల్లలను చదివించుకుంటే జోన్ల పేరుతో మా పిల్లల జీవితాలను నాశనం చేయవద్దని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తాటికాయల శోభన్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో భవన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ చాలి చాలని జీవితాలు గడుపుతూ తిని తినక మేము పిల్లలను చదివించుకుంటే కనీసం పోటి చదువు కూడా నోచుకోని దుస్థితికి తీసుకొస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే చెమట చిందించి రోజంతా కష్టపడే మేము రేపటి దినమున మా పిల్లల భవిష్యత్తుకై కాలే కడుపుతో పోరాటం చేయడానికి వెనుకాడబోమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి మా పిల్లలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయిని రామస్వామి, తాటికాయల ఎల్లయ్య, మంచాల కుమార్, తాటికాయల మల్లయ్య, తాటికాయల రవి, మంచాల యాదయ్య, సముద్రాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


పాలకుర్తి నియోజకవర్గం ప్రత్యేక అధికారిగా రంగాచారి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం ప్రత్యేక అధికారిగా జనగామ జిల్లా పంచాయతీ అధికారి రంగాచారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రంగాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన గ్రామసభలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ప్రజాపాలన సభలు విజయవంతంగా జరిగేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని,ప్రజాపాలనపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా మొగులప్ప



నవతెలంగాణ-పాలకుర్తి

మండల ప్రత్యేక అధికారిగా జిల్లా డిఆర్డిఓ పిడి మొగులప్పను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మొగులప్ప మాట్లాడుతూ ఈనెల 28 నుండి జరిగే ప్రజాపాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన గ్రామసభలు విజయవంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.



అంగన్ వాడీ కేంద్రాలకు కుర్చీల వితరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో బట్టమేకల రాజు ఆయన తండ్రి బట్టమేకల వెంకటయ్య జ్ఞాపకార్థం అంగన్ వాడీ కేంద్రాలల్లో మహిళలకు ఉపకరించే విధంగా గ్రామంలోని 6 అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 కుర్చీల చొప్పున 30 కుర్చీలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు, సర్పంచ్ పర్షరాములు, మాజీ సర్పంచ్ కత్తుల కట్టయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన దోమల అరుణ్ కుమార్‌కు సీఎం సహయనిధి ద్వారా రూ. 3లక్షల చెక్కును ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్, మండల సర్పంచుల ఫోరం, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, గ్రామ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్వేత పత్రాల పేరిట కొత్త డ్రామాలు

- స్థానిక సంస్థల, లోక్ సభ ఎన్నికల సమాయత్తం కావాలి
- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ
- హామీల అమలులో కాలయాపనెందుకు..?
- స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాల పేరిట కొత్త డ్రామాలు ఆడుతున్నారని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్ మండలాల బీఆర్ఎస్ విస్తృత స్థాయి కృతజ్ఞత సభ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కడియం మాట్లాడుతూ 100 కోట్లకుపైగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిని యథావిధిగా కొనసాగింపుకు సహకరించాలని కోరారు. వనరులు లేవనో..? పనులు ప్రారంభం కాలేదనో..? కాంట్రాక్టు పనులు మాకు రాలేదనో..? గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను రద్దు చేయిస్తే నియోజకవర్గానికి ద్రోహం చేసిన వారవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషమేనని, తామేవ్వరమూ అడ్డుపడ్డ లేమని, ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని, ఐదేళ్ల కాంగ్రెస్ అధికారంలో ఉండి నియోజకవర్గానికి ఎక్కువ నిధులు తెచ్చి పలుకుబడి, సేవా తత్పరతను చాటాలని కోరారు. వచ్చిన నిధులు, మంజూరైన పనుల్ని అడ్డుకుంటే ప్రజలు సహించరన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల్లో 412 హామీలు ఉన్నాయని, మహాలక్ష్మి పథకంలో 3 హామీల్లో మొదటిది ప్రతీ నెలా ప్రతీ మహిళకు రూ.2500 ఆర్థిక సాయం, రూ. 500కే గ్యాస్ సిలిండర్ మూడోది ఆర్టీసీ బస్సుల్లో మహిళా ఉచిత ప్రయాణం అంటూ కేవలం మొదటి గ్యారంటీలో ఒకటి నెరవేర్చి, ఆరింటిలో రెండు చేశామని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు చేస్తున్న మోసాన్ని తిప్పి కొట్టాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే మార్గం లేక, రాష్ట్రంలోని ఆదాయ వనరులు సహకరించక, హామీలను అమలు చేసే విషయంలో కాలయాపన చేస్తూ వాయిదా వేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అప్పులతో ఆస్తులు పెంచామని, ఇన్ఫ్రాస్ట్రక్చర్, అభివృద్ధి పనులు బ్రహ్మాండంగా పెరిగాయని, విద్యుత్ పై విమర్శిస్తున్న అధికార పక్షం నేతలు కాస్తంత అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2లక్షల రైతు రుణమాఫీ మొదటి సంతకం పెడతారని ఆశిస్తే ఏమైందని, రూ. 15వేలు ఇస్తామన్న రైతు బంధు ఎకరం పైబడిన రైతులకు కనీసం రూ. 10వేలు నేటికీ జమ చేయలేదని ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేది పోయి, గత ప్రభుత్వాన్ని తప్పుపట్టే ప్రయత్నం చేస్తూ హామీలను వాయిదా వేస్తున్నట్లుగా ఉందన్నారు. నియోజకవర్గంలో సమిష్టిగా పనిచేసి, కేసీఆర్ నాయకత్వంలో లోకసభ, స్థానిక సంస్థలు ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శివునిపల్లి, చాగల్, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ అప్ గ్రేడ్, వంద పడకల ఆసుపత్రి, దేవాదులతో ప్రతీ ఎకరాకు సాగునీరు అందించే ప్రయత్నంలో వెనకడుగు వేయనన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెళ్లి క్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎంపిపిలు రేఖ, బొమ్మిశెట్టి సరితా బాలరాజు, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, బూర్ల లతా శంకర్, వెంకటస్వామి, చల్లా చందర్ రెడ్డి, పార్టీ, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రక్తంలో నుండి పుట్టిందే ఎర్రజెండా

- సీపీఐ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు సిహెచ్.రాజారెడ్డి









నవతెలంగాణ-జనగామ

కమ్యూనిస్టు సిద్ధాంత ఆయుధంతో ఎనిమిది గంటల పని కోసం కార్మికులు జరిపిన పోరాటంలో చిందించిన రక్తంలో తడిచిన గుడ్డయే ఎగిరేసిన ఎర్రగజెండా అని సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం జనగామ జిల్లా సీపీఐ పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేశారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని సహించలేని పెట్టుబడి దోపిడి దారులు, నాటి సామ్రాజ్యవాద బ్రిటన్ ప్రభుత్వం, ఇండియాలో కమ్యూనిస్టు పార్టీని ఏర్పడకుండా సర్వశక్తుల విఫల యత్నం చేసిందన్నారు. అనేక నిర్బంధాలు రహస్య జీవితాలు ద్వారా కష్టాల కడలిలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది చెప్పారు. నాటి నుండి నేటి వరకు లక్షలాది మంది శ్రమ వీరులు తన రక్త తర్పణ చేస్తూ అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ తన జీవితాలని త్యాగం చేసిన మహాయోధుల ఆదర్శ బాటలో నడుచుకుంటూ భారతదేశంలోని 29 రాష్ట్రాలకు విస్తరించడం జరిగిందని తెలిపారు. నేడు విశ్వవ్యాప్తంగా ఉన్న ఏకైక శ్రామిక వర్గ రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అన్నారు. నేడు రైతు కూలీ రాజ్య స్థాపన కోసం భారతదేశంలో ప్రజాస్వానికి విప్లసాధన కోసం జరుగుతున్న పోరాటంలో కార్మిక కర్షక శ్రమజీవులు అందరూ పెద్ద ఎత్తున సమీకృతమై తమ రాజ్యం కోసం పోరాటం చేయాలని రాజారెడ్డి పిలుపు నిచ్చారు. నేడు దేశంలో మతతత్వ శక్తుల బీజేపీ పాలన నుండి, శతకోటీశ్వరులైన పెట్టుబడుదల కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం నుండి దేశాన్ని పరిరక్షించాలన్నారు. భారత రాజ్యాంగం పరిరక్షణ, లౌకికవాద ప్రజాస్వామ్య స్థాపన కొరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అందుకొరకు ప్రతీ కమ్యూనిస్టు కార్యకర్త ధృడ సంకల్పంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సహాయ కార్యదర్శులు కామ్రేడ్ ఆకుల శ్రీనివాస్, ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, చామకూర యాకూబ్, గుర్రం మధు, మోటే శ్రీశైలం, నీల యాదగిరి, సుదర్శన్, దయా నగేష్, గొలనుకొండ నాగరాజు, లతోపాటు పార్టీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని కొడవటూరూ ఆలింపూర్, నాగిరెడ్డి పల్లి పొచ్చన్నపేట బచ్చన్నపేట మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండల నిర్మాణ బాధ్యులు కామ్రేడ్ మంగలపల్లి జనార్ధన్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బంటు పాండు అధ్యక్షత వహించగా జనార్ధన్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో 29 రాష్ట్రాలలో దాదాపు కోటి సభ్యత్వం కలిగి ఉందని,సీపీఐ ఆవిర్భావం నుంచి స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన భూమిక పోషించిందని, స్వాతంత్ర్య తదుపరి భూసంస్కరణ చట్టం అమలుకు తదుపరి భూస్వామ్య ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పది లక్షల ఎకరాల భూమి పంచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంఏర్పాటు చేయాలని సీపీఐ జాతీయ స్థాయిలో తీర్మానం చేసి ప్రత్యక్ష పోరాటాలు చేసి 2000 సంవత్సరంలో వరంగల్ డిక్లరేషన్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, పొన్నమైన బాల్ రాజు, ఉమ్మెంతల వెంకట్ రెడ్డి, రాపెల్లి శాంతయ్య, సుద్దాల యాదగిరి, ప్రతాప్ రెడ్డి, మల్లం రమేష్, బండి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : నర్మెట్టలో సీపీఐ పార్టీ జెండాను గ్రామ కార్యదర్శి దేవరకొండ పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, నర్మెట్ట మండల కార్యదర్శి పాతూరి ప్రశాంత్ ఇతర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా మలక్పేట, బొమ్మకూరు, హనుమంతపూర్, ఆగాపేట, మచ్చుపాడు, వెల్దండ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతీ గ్రామంలో పార్టీని విస్తరించాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

రఘునాథపల్లి : మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ పార్టీ ఆవిర్భావం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి మాట్లాడుతూ 1917 రష్యాలో విజయవంతమైన అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవ ప్రభావంతో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో సీపీఐ ఆవిర్భవించింది. సీపీఐ పార్టీ చట్ట సభలలో సీట్లు ఓట్లు ఉన్న లేకపోయినా శ్రామిక జనావళి కోసం నిరంతరం పోరాడుతుందని, నేడు పెట్టుబడి దారీ విధానం ఎంత ప్రమదకరమైందో ప్రజల బతుకులు ఎలా ఉన్నాయో భారతదేశ ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంతో సీపీఐ పార్టీ మండల నాయకులు బిరు నగేష్, అంజయ్య, లక్ష్మయ్య, లచ్చమ్మ, ఎల్లయ్య, ఎల్లమ్మ, కావటి కీర్తిక, లింగయ్య, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెళ్ల యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి నివాసంలో ఘనంగా నిర్వహించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి తెలిపారు. పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని మంగళవారం బోకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండి వారి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాడన్నారు. జన్మదిన వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం అంజయ్య, గంట సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు సలగు పూర్ణ చందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో వారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి నాయకత్వంలో ఎంతోమంది పేదవారికి న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మొనేందర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు గుగులోత్ యాకూబ్, సీనియర్ నాయకులు గడ్డం అరుణ్ కుమార్, మంచాల వెంకన్న, హెచ్.మల్లేష్, చిలుకూరు వెంకటేశ్వర్లు, ఆకుల కొమురెల్లి, సలగు హనుమంతు, సలుగు బ్రహ్మయ్య, ఆకుల నరసయ్య, ఎస్కే అజ్గార్ అలీ, డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, బిట్ల రామయ్య, వెన్నం దామయ్య, కొట్టే సోమయ్య, మామిడాల లోకేష్, లాల్ సింగ్, బొల్లంపల్లి వెంకటయ్య, శీలం కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



సేవకు మారుపేరు వాసవి క్లబ్

- వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సేవకు మారుపేరు వాసవి క్లబ్ అని, సేవా కార్యక్రమాలు సమాజంలో శాశ్వతంగా నిలిచేలా ఉండాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి పేర్కొన్నారు. తొర్రూరు వాసవి క్లబ్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్ కార్యక్రమం చేపట్టారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు వజినెపల్లి అనిల్ కుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలు వజినెపల్లి దీపల నిర్వహణలో చేపట్టిన కార్యక్రమానికి గాయత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్యుల సామూహిక శక్తికి, సేవకు వాసవి క్లబ్ దోహదపడుతుందన్నారు. సేవా కార్యక్రమాలను విస్తరించాలని కోరారు. ఆయా ప్రాంతాల అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ఉంటుందని, వ్యాపార రంగంలో రాణిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. తొర్రూరు వాసవి క్లబ్, వనిత క్లబ్‌ల బాధ్యులు అనిల్ కుమార్, దీపలు ఉత్తమంగా పనిచేసి క్లబ్‌లను ముందు వరసలో నిలిపారని గుర్తు చేశారు. ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ తొర్రూరు క్లబ్‌ల పనితీరును గుర్తించిందని, అన్ని ప్రాంతాల క్లబ్‌లకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని తెలిపారు. అనంతరం వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సిల్వర్ స్టార్ అన్నపూర్ణ, వాసవి క్లబ్ కపుల్స్ పేరిట రెండు నూతన క్లబ్‌లను ఏర్పాటు చేశారు.

వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సిల్వర్ స్టార్ అన్నపూర్ణ అధ్యక్షులుగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట్ల విశ్వ ప్రసాద్, కోశాధికారిగా రేవూరి శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులుగా కొమురవెల్లి లింగమూర్తి-మాధవి దంపతులు, ప్రధాన కార్యదర్శులుగా చిదిరాల కృష్ణమూర్తి-విజయలక్ష్మి దంపతులు, కోశాధికారులుగా వెంకటేష్-భవ్య దంపతులు ఎన్నికయ్యారు. నూతన ప్రతినిధులను వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రవ్వ గీత, గార్లపాటి శ్రీనివాస్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పాలకుర్తి గాయత్రి, ఐఐసి ఆఫీసర్ గార్లపాటి శ్రీనివాస్ డిస్టిక్ గవర్నర్ రవ్వ గీత, క్యాబినెట్ ట్రెజరర్ శ్రీరామ్ శైలజ, వైస్ గవర్నర్ గంప సాంబమూర్తి, గోపరపు రామా ఉపేందర్ జిల్లా క్లబ్ ఇన్చార్జి ప్రొద్దుటూరు గౌరీ శంకర్ ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామరామూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, మచ్చ సోమయ్య పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిజ్జాల అనిల్, జిల్లా సభ్యులు ఇమ్మడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వాసవి క్లబ్ విద్యాసంకల్ప కార్యక్రమానికి ఆర్థిక చేయూత అందించిన వనమాల నాగేశ్వరరావుకు షీల్డ్ అందించి ఘనంగా సత్కరించారు.



ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమల తిరుపతిలో వెంకటేశ్వర స్వామివారిని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భ:గా యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిగా పాలకుర్తిలో విజయం సాధిస్తే తిరుమల తిరుపతికి వచ్చి దర్శించుకుంటానని మొక్కుకున్నానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో విజయం సాధించానని, సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు గెలిపించారని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను ఎన్నటికీ మరువలేనని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని, రాజకీయాలకు అతీతంగా పేదలను గుర్తించి సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు.

లేబర్ కార్డుపై ఉచిత ఆరోగ్య పరీక్షలు

- సీయస్సీ హెల్త్ కేర్ డీసీ ఆర్.సుమన్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ద్వారా జారీచేసిన లేబర్ కార్డు కలిగిన వారికి సిఎస్సి హెల్త్ కేర్ ద్వారా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని హెల్త్ కేర్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఆర్.సుమన్ తెలిపారు. మండలంలోని గూడూరు గ్రామంలో మంగళవారం రోజున 98 మంది లేబర్ కార్డు కలిగిన కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో దశల వారీగా లేబర్ కార్డు కలిగిన వారందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం కల్పించిన ఇట్టి అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సిసి జహంగీర్, స్టాఫ్ నర్స్ మానస, సౌజన్య, సందీప్, రాము వార్డు సభ్యులు పాల్గొన్నారు.



అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు కల్పించండి

- కేరళ ప్రభుత్వాన్ని కోరిన మంత్రి సీతక్క, తొర్రూరులో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తొర్రూరు

కేరళకు వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా కేరళ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు కేంద్రంలోని శ్రీ పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో కూడా పలుమార్లు ఈ ఆలయాన్ని సందర్శించానని, ఎన్నికల్లో గెలిస్తే మళ్లీ వస్తానని మొక్కుకున్నానని మొక్కు తీర్చుకునేందుకు వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కేరళ అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారని, అక్కడికి వెళ్లి వచ్చిన భక్తులు కొందరు పలు సమస్యలను ఎదుర్కొన్నట్లు తన దృష్టికి తీసుకువచ్చారని, అందుకే కేరళ ప్రభుత్వాన్ని భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. రానున్న మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. స్థానిక పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ఆలయ పూజారులు మంత్రి దృష్టికి తీసుకురాగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినితో సంప్రదించి తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ములుగు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి తొర్రూరు పట్టణానికి వచ్చిన మంత్రి సీతక్కను కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య-కళావతి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, ఆలయ అర్చకులు యాదగిరి ఆచార్యులు, గీతాచార్యులు,వేణు,రఘు, మధు శర్మ, ఆలయ కమిటీ సభ్యులు గోపాలపు నాగేశ్వరరావు, నాగేశ్వర ప్రసాద్, నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

- మంత్రి సీతక్కకు వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి సీతక్కకు వినతిపత్రం సమర్పించినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లకు ఆటంకిగా మారిన అడిక్యసి జీవో నెంబర్ రెండును రద్దు చేయాలని, స్పెషల్ డీఎస్సీ 2002 ద్వారా ఎంపికైన 7000 మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల యొక్క రెగ్యులర్ టైం స్కేల్, మే 2005 నుండి వర్తింప చేయాలని కోరినట్లు తెలిపారు. మంత్రి స్పందిస్తూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు మధ్యాల వీరస్వామి, బోడ దేవేందర్, రామచందర్, విజయ్ కుమార్, సాయిలు, నరసయ్య, సారంగపాణి పాల్గొన్నారు.

హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-గార్ల

మండలంలోని గార్ల-రాంపురం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. రాంపురం చెక్ డ్యాంపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంగళవారం పాకాల కొత్తగూడెంలో మంత్రి సీతక్కకు స్థానిక సర్పంచ్ గుగులోత్ తారాబాయితో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారుగా ఉన్న పది గ్రామాలకు వర్షాకాలంలో వరద నీటి ప్రభావంతో దాదాపుగా నాలుగు నెలల పాటు రహదారి సౌకర్యం లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, గత ప్రభుత్వ హయాంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు జె.వెంకన్న, వెంకటేష్,రమేష్, జనార్ధన్, లోకేష్ ఉన్నారు.

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో సన్మానం



నవతెలంగాణ-గూడూరు

మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి సారి కొత్తగూడ మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఆదివాసీ పట్టణ ఉద్యోగుల ఆధ్వర్యంలో, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు బోకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్స్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు స్వర్ణపాక పాపారావు,టీచర్ ధనసరి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొట్టెం వీరస్వామి,కార్యదర్శి గుంట సూర్యనారాయణ, గూడూరు మండలాధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు సుంచ లక్ష్మయ్య, కార్యదర్శి మేడ వెంకన్న, కోశాధికారి సాంబయ్య, సమన్వయ కర్త దారంవెంకటేశ్వర్లు, కొత్తగూడ మండలాధ్యక్షులు బుర్కారాకేష్, తుర్సవెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ ఎట్టి వెంకన్నకు ఇవ్వండి



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఎట్టి వెంకన్నకు ఇవ్వాలని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మంత్రి సీతక్కను కోరారు. మంత్రి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా ములుగు జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా సోమవారం రాత్రి ములుగు జిల్లా క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలసి బొకేఅందజేసి శాలువాతో సత్కరించారు. మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న యేట్టి వెంకన్న సతీమణి నిర్మల మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకన్నకు మద్దతుగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, ఈసం సుధాకర్, మేడారం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు, కోయదొరల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుగ్గ బాబు దొర, తుడుందెబ్బ మహబూబాద్ జిల్లా నాయకులు గలిగి రమేష్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు మడే పూర్ణిమ, గూడూరు మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మసీదు భూములను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ పట్టణంలోని వక్ఫ్ బోర్డు భూముల రక్షణ పర్యవేక్షణలో భాగంగా జామియా మసీదు ఉమ ర్ పార్క్ మసీదు, ఖబ్రిస్తాను పరిశీలించి సభ్యులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా మసీ దు కమిటీ బాధ్యులు ఖబ్రస్తాన్ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయకుడు ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్, జనరల్ సెక్రటరీ ఎండి జాకీర్ హుస్సేన్, ట్రెజరర్ ఎంఎ హకీం, ఇమామ్ ముక్తి ఆలంగిర్, యాకూబ్ పాషా, అన్వర్ సాబ్, నజీర్, గౌస్, రఫీక్, జావీద్, నదీమ్ ఖాన్, ఖాబ్రస్తాన్ అధ్యక్షులు సయ్యద్ బదర్ అహ్మద్, సెక్రటరీ మక్బూల్, కలీం, సాబీర్ హుస్సేన్, నదీమ్ తదితర ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన టీఎస్ టిటిఎఫ్ నాయకులు



నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటిని మంగళవారం టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సమస్యలు, 317 బాధితులకు న్యాయం చేయాలని, పీఆర్సీ వెంటనే అమలు చేయాలని, స్పౌజ్ బదిలీతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై దృష్టి సారించి పరిష్కార దిశగా కృషి చేయాలని వారు కోరారు. అనంతరం మంత్రిని శాలువతో సన్మానించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై రాజు



నవతెలంగాణ-పెద్దవంగర

ఈనెల 30న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులు త్వరగా పరిష్కారమై, సత్వర న్యాయం అందుతోందన్నారు. రాజీ మార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలు పరిష్కరించుకోలన్నారు. కోర్టులో ఇది వరకు పెండింగ్‌లో ఉన్న కేసులను సైతం లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగ డానికి లోక్ అదాలత్ దోహదపడుతుందన్నారు.

మరిపెడలో మంత్రి పొంగులేటికి ఘన సన్మానం



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మరిపెడలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. మంగళవారం ఖమ్మం పర్యటన ముగించుకొని వరంగల్ పర్యటనకు వెళుతున్న సందర్భంలో ఆయనకు కార్యకర్తలు, ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా పొంగులేటి నియామకమైన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, పిసిసి సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, మండలాధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్.కె తాజుద్దీన్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, కొండం దశరథ, అప్సర పాషా, ఉపేందర్, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, గుగులోతు రవి, బోరా గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తా

- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శ మంత్రి సీతక్క



నవతెలంగాణ-గంగారం/కొత్తగూడ

జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న వెనకబడిన మండలాలు కొత్తగూడ, గంగారంల అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మంత్రి కొత్తగూడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, ఐటిడిఏ పీఓ అంకిత్‌తో కలిసి 24 మందికి కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రెండు మండలాల్లో త్రాగునీటి కొరత అధికంగా ఉన్నందున నిరంతరంగా పథకాలు పనిచేసే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనాలపై మాట్లాడుతూ మరమ్మత్తులు ఉంటే నిధులు మంజూరు చేస్తానని, అన్ని వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రంలోని 14 వేల పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తమ దృష్టిలో ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీల వేతనాల పెంపుకు కూడా చర్య తీసుకున్నామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత ఉండాలని అధికారులకు సూచించారు. నిధులు మంజూరైన చోట త్వరితగతిన పనులు పనులు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలు బ్యాంక్ అదనపు బ్రాంచ్ కోరినందున త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలనను అంకిత భావంతో చేపట్టి విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంపై అధికారులకు అవగాహన పరిచామని, తహసీల్దార్లు, ఎంపీడీవోలు రెండు టీంలుగా ఏర్పడి పర్యటిస్తాయని, ప్రతీ రోజు 4 గ్రామాలు చొప్పున కవరేజ్ చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడ మండలం ఆరు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ప్రతీరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామపంచాయతీలలో సమావేశాలు నిర్వహిస్తారని, ఈ కార్యక్రమాలను ఒకరోజు ముందుగానే గ్రామపంచాయతీలో ప్రదర్శింప చేస్తామని, గ్రామ గ్రామాన దండోరా వేయిస్తామన్నారు. ప్రతీ దరఖాస్తుకు రసీదు ఇస్తామని. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అపోహలకు తావివ్వరాదన్నారు. 28 నుండి జనవరి 6 వరకు 8 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ప్రతీ ఒక్కరి దగ్గర దరఖాస్తు స్వీకరిస్తామని తెలియజేశారు. ఈ సమీక్షలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, ఇతర అధికారులు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికులకు ఆర్థికంగా సహకరించాలి

ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్‌కు వినతి

నవతెలంగాణ-మరిపెడ

ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు ఆర్థికంగా నష్టపోయిన ముదిరాజ్ మత్స్య కార్మికులను ఆదుకోవాలని ప్రతీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్‌ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మత్స్యశాఖ జేఏసీ మాజీ సభ్యులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మత్స్య కార్మికులు డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచందర్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని 177 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలోని 1076 చెరువులలో దాదాపు 900 టన్నుల చేపలు వరద ఉధృతికి కొట్టుక పోయిందని, చేపలు ఆలుగుల ద్వారా క్రిందికి వెళ్లకుండా రక్షణ కోసం వేసిన వలను కొట్టుకపోయాయని, చేపలు పట్టేందుకు వినియోగించే తెప్పలు కూడా ప్రతీ చెరువులో సుమారుగా 10 వరకు కొట్టుకుపోయినట్లు పేర్కొన్నారు. దొంగల భారీ నుండి చేపలను రక్షించుకునేందుకు కాపలాకు ఉపయోగించే పడవలు కూడా కొట్టుకపోవడం జరిగిందని, జిల్లాలోని మత్స్య కార్మికులను ఆదుకోవాలని కోరారు. జిల్లాలోని మత్స్య కార్మికులకు నిధులను విడుదల చేసేందుకు పూర్తిగా కృషి చేయలన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. మత్స్య కార్మికులను ఆదుకునేందుకు నిధులు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ చిన్న గూడూరు మండలాధ్యక్షుడు మారబోయిన , మరిపెడ



మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తమ్మనబోయిన లక్ష్మణ్ ముదిరాజ్, సుంకర శ్రీను ముదిరాజులు ఉన్నారు.

సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌ను సామాజిక సంఘాలు నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, ప్రముఖ అడ్వకేట్ కొప్పుల రమేష్, సామాజిక ఉద్యమకారులు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్యలు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాలని, దళిత గిరిజనుల చైతన్యాన్ని పెంచాలని, వారి హక్కులను కాపాడాలని, గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇప్పించాలని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రజా సంఘాల సూచనలతో ప్రజా పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని, ఇది ప్రజల ప్రభుత్వాన్ని ప్రజల కోసమే పని చేస్తుందన్నారు.



తోట విజయ్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, జనసేవాదల్ స్టేట్ ఇన్స్టక్టర్, అమరజీవి తోట విజయ్ సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అమరజీవి తోట విజయ్ రెండవ వర్ధంతి సందర్భంగా భారీర్యాలీ నిర్వహించి అనంతరం తోట విజయ్ స్తూపం వద్ద సీపీఐ శ్రేణులు, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తోట విజయ్ సేవలు మరువలేమన్నారు. జిల్లా కేంద్రంలో అనేక ఉద్యమాల్లో తోట విజయ్ పాల్గొన్నాడని, తెలంగాణ ఉద్యమంలో, భూ పోరాటాల్లో విజయ్ పాత్ర మరువలేనిదన్నారు. జనసేవాదల్ ద్వారా అనేకమంది యువకులకు శిక్షణ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, తోట విజయ్ సతీమణి రాజకుమారి, సోదరుడు రమేష్, కుటుంబ సభ్యులు, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కట్లోజు పాండురంగా చారి, తండ సందీప్, చింతకుంట్ల వెంకన్న, మామింఢ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రవణ్, మేక వీరన్న, అశోక్, బీమ్, చిరంజీవి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలి

- వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న

నవతెలంగాణ-చిన్నగూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి నుండి జనవరి 6 వరకు సంబంధిత అర్హుల నుండి ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందన్నారు. 40 సంవత్సరాల నుండి డోర్నకల్ నియోజకవర్గం విద్యా, వైద్య పలు రంగాల్లో వెనుకబడిందన్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్‌తోనే పారదర్శకంగా సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వంద రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తారన్నారు.

99 ఏళ్లుగా ప్రజల కోసమే సీపీఐ ప్రస్థానం






- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో గత 99 ఏళ్లుగా ప్రజల కోసమే సీపీఐ ప్రస్థానం కొనసాగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా సీపీఐ 99 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి జెండా ఎగురవేసి అనంతరం కేక్ చేసి మాట్లాడుతూ 99 ఏళ్లుగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని సీపీఐ ప్రజల పక్షాన నిలబడిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సీపీఐ చారిత్రాత్మక పోరాటం చేసిందన్నారు. దేశంలో భూ పోరాటాలు నిర్వహించి లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచిందన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని, సవాళ్లను అధిగమించి 99 ఏళ్లుగా ప్రజల పక్షాన నిలబడిందన్నారు. ప్రధానమంత్రి పదవి, ఉప ప్రధానమంత్రి పదవిలను త్యాగం చేసి పేదల పక్షాన నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కట్లోజు పాండురంగా చారి, తండ సందీప్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, అశోక్, బీమ్, చిరంజీవి, మహమూద్ పాల్గొన్నారు.

గార్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక, కర్షకులకు అండగా నిలుస్తూ వారి హక్కుల పరిరక్షణకై అలుపెరగని ఉద్యమాలు నిర్వహిస్తూ సీపీఐ అగ్రభాగన నిలుస్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో పార్టీ కార్యాలయాల్లో అ పార్టీ నాయకులు నరసింహారావు, జె.వెంకన్నలు ఎర్ర జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలనూ నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేయటానికి ప్రతీ ఒక్కరు కంకణ బద్దులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.రమేష్, డి.జనార్ధన్, కృష్ణమూర్తి, రమేష్, నాగేష్, యం.లోకేష్, పిచ్చయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : మండల కేంద్రంలో మంగళవారం స్థానిక గెస్ట్ హౌస్ మరిపెడ మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి మల్లెపాక యకన్న, నాయకులు పోలేపాక వెంకన్న ఏఐటీయూసీ నాయకులు నారాయణ, అంజి, రమేష్, శీను, యుగంధర్, సైదులు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : సమాజంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిత్యం పోరాడుతున్న పార్టీ సీపీఐ అని మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవనం ముందు సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని పార్టీ జెండా ఆవిష్కరించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, మంగళపల్లి మల్లయ్య, గణపురం లక్ష్మణ్, వి.వీరన్న, ధర్మారపు ఎల్ల య్య, దయాకర్, బిక్షపతి పాల్గొన్నారు.

గురుకుల రాష్ట్ర కార్యదర్శిగా శ్యామల ఎన్నిక



నవతెలంగాణ-మహబూబాబాద్

టీఎస్ యూటీఎఫ్ అనుబంధ గురుకులాల ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జె.శ్యామల ఎన్నికైనట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.మురళీకృష్ణ, షేక్ యాకూబ్ తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన గురుకుల ఉపాధ్యాయుల రాష్ట్ర కమిటీ సమావేశంలో శ్యామలను ఎన్నిక చేసినట్లు తెలిపారు.శ్యామల మహబూబాబాద్‌లోని టిటిడబ్ల్యూయుఆర్జెసి బాలుర విద్యాసంస్థలో ఫిజికల్ సైన్స్ టిజిటీగా పని చేస్తున్నారు. శ్యామలని రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళీకృష్ణ, షేక్ యాకూబ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యాలయాల పని వేళలను ఇతర సంక్షేమ గురుకుల విద్యాలయాలతో సమానంగా మార్పు చేయాలనీ డిమాండ్ చేశారు. శ్యామల మాట్లాడుతూ తనను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్

నవతెలంగాణ-పెద్దవంగర

డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులకు ప్రజా పాలనపై ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మిగిలిన ఐదు గ్యారెంటీ పథకాలకు అర్హులను గుర్తించేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతీ కుటుంబానికీ దరఖాస్తు ఫామ్‌లు ముందస్తుగా ఉచితంగా అందిస్తామని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ఈ ఫామ్‌లు తీసుకుంటామని తెలిపారు. మండలంలో మొత్తం జనాభా 27823, కుటుంబాలు 9021 నివసిస్తున్నాయి. వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున మొత్తం 101 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా పాలనపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామ సభల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట హెల్త్ క్యాంపులు కూడా పెట్టాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతీ కుటుంబం ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజా పాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ యాకూబ్ పాషా, ఆర్ఐ భూక్యా లష్కర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంబాల ముసలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు లక్ష్మి, సనప సోమేష్, రాసమల్ల నాగేశ్వరావు, తమ్మిశెట్టి వెంకటపతి, పూసం రమేష్, సుధాకర్ రెడ్డి, నందగిరి భద్రయ్య, పర్నిక రాజు, కందాల వీరన్న, మధుకర్, అఖిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన చల్ల వెంకట్‌రెడ్డి తల్లి వినోద సోమవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ నాయకులు పరామర్శించి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ పరామర్శలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కు మార్ రెడ్డి, మండలాధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న,అయోధ్య పురం సర్పంచ్ తులసి రామ్ నాయక్,అయోధ్యపురం డీలర్ రామచంద్ర రెడ్డి, బీఆర్ఎస్ బొల్లేపల్లి గ్రామాధ్యక్షుడు హరి నాయక్, వెంకటచారిలున్నారు.

నేడు పాలకుర్తిలో పెద్దమ్మ బోనాలు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిలో గల పెద్దమ్మ ఆలయంలోగల బుధవారం పెద్దమ్మ తల్లికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు దాసరి మధు, పాలకుర్తి ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 6 గంటలకు జరిగే బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల యశస్విని రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

జీడికల్ సంతకు వేలం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో ప్రతి శనివారం నిర్వహించే సంత (అంగడి)కి జనవరి 5న వేలం నిర్వహించనున్నట్లు ఈఓ శేషు భారతి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. జీడికల్ అంగడిలో 2024-25సంవత్సరం కాలనికి హక్కు పొందేందుకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం, ఈ టెండర్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు ఈఓ కార్యాలయం జీడికల్ లో 3000రూపాయలు చెల్లించి టెండర్ షెడ్యూల్ ఫారం కొనుగోలు చేయాలన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన రైతు భూక్య బిచ్చ నాయక్ (50) తన పొలం నారుమడి దున్నటానికి ట్రాక్టర్ తీసుకుపోతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య భూక్య సరోజ, కుమారుడు రాజేందర్, కూతురు మమత ఉన్నారు. మృత్తిని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. బిచ్చు నాయక్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




ఘనంగా గోదావరి నదీ హారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్(హైదరాబాద్) ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజు గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహన అధికారి ఎస్ మహేష్, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడీ రామ్ రెడ్డి, శ్యామ్ సుందర్ దేవ్డా, సిద్ధాంతి భాను ప్రకాష్ కుంభం పద్మ ఆలయ సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



నేడు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు

- ఏరియాలో గుర్తింపు బరిలో 6 ప్రధాన కార్మిక సంఘాలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 5410 కార్మికులు
- 9 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఓటింగ్
- సాయంత్రం 7 గంటలకు కౌంటింగ్, ఫలితాలు వెల్లడి
- ఏరియాలో ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

నేడు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా 13 కార్మిక సంఘాలు సమరంలో పాల్గొనగా, భూపాలపల్లి ఏరియాలో గుర్తింపు సంఘం ఎన్నికలలో 6 ప్రధాన కార్మిక సంఘాలైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ), సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టియుసి), సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ), సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్), తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్), హెచ్ఎంఎస్‌లు బరిలో నిలవగా 5,410 కార్మిక ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఏరియాలో మొత్తం 9 పోలింగ్ ఏర్పాటు చేశారు. కేటీకే - 1 లో , కేటికె- 5లో 2, కేటికే-6లో 1, కేఎల్పీలో-2, కేటికే ఓసి-2లో 1, రెస్క్యూ స్టేషన్ లో-1 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం యాజ మాన్యం, లేబర్ కమిషన్ కల్పించింది. పోలింగ్ ముగిసిన తరువాత సాయంత్రం 7గంటలకు కౌంటింగ్ ప్రారంభమ వుతుంది. జిల్లా కేంద్రంలోని కష్ణ కాలనీ సింగరేణి మినీ కమ్యూనిటీ హాల్ నందు కౌంటింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేశారు.

గుర్తింపు ఎన్నికలకు ఏరియాలో ఏర్పాట్లు పూర్తి

నేడు జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు ఏరియాలోని 9 పోలింగ్ బూత్ లలో జిల్లా కలెక్టర్, లేబర్ కమిషన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ నిర్వహణ సిబ్బంది విధుల నిమిత్తం ఏరియాకు చేరుకోవడం జరిగింది. నేటి సాయంత్రం జిల్లా కేంద్రం లోని కష్ణ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో జరిగే కౌంటింగ్ ప్రక్రియకు కూడా ఏర్పాట్లు, బందోబస్తు పక్కాగా ఏర్పాటు చేయడం జరిగింది.





కార్మికులు ఏ పక్షాన ? చేతికి గుర్తింపు చిక్కేనా ?

కాగా సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో కార్మికులు ఏ పక్షాన మొగ్గుచూపుతారు...? అవకాశాలు మెండుగా ఉన్న కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ చేతికి విజయం చిక్కేనా....? అని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన ఈ సమయంలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు సవాల్‌గా మారాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి సారధ్యంలో హస్తగతం చేసుకున్న పరంపరలో సింగరేణి గుర్తింపు సంఘం కూడా హస్తగతం చేసుకుంటే, అతి త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు దారి సుగమం అవుతుందని కాంగ్రెస్, ఐఎన్‌టియుసి అధినాయకత్వం యోచిస్తోంది. ఏరియా విషయానికొస్తే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్తన్న, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో వివిధ సంఘాల కార్మికులు ఐఎన్‌టియూసి లోకి వలసలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఐఎన్‌టియుసికి గెలుపు పట్ల ఒకింత భరోసా పెరిగింది. కార్మికుల అభిప్రాయం ప్రకారం ఏరియాలో త్రిముఖ పోటీ ఐఎన్‌టియ సి, ఏఐటీయూసీ, బిఎంఎస్ మధ్య నెలకొంది. కానీ.... ప్రధాన పోటీ ఐఎన్‌టియుసి, ఏఐటీయూసీ మధ్య ఉంది. సోమవారంతో కార్మిక సంఘాల హెూరా హెూరి ప్రచారం ముగిసిన నేపథ్యంలో యూనియన్లు ఓటరు కార్మికులను దావతులు, రకరకాల రూపాలలో ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యాయి.



సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసానికి

రంగం సిద్ధం .....

నవతెలంగాణ-గణపురం

గణపురం సొసైటీ చైర్మన్‌పై కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు గణపురం సొసైటీ చైర్మన్‌గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి కొనసాగుతుండగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా గెలుపు పొందడంతో ఐదుగురు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు ఈ క్రమంలో సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధం చేశారు. అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమయ్యారు గణపురం సొసైటీకి 13 మంది డైరెక్టర్లు ఉండగా అప్పుడు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు ఏకమై ఎన్నికలు లేకుండానే బీఆర్ఎస్ అధికారంలో ఉండడంతో బీబిఆర్ఎస్‌కు ఏడుగురు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీకి ఆరుగురు డైరెక్టర్లు ఉండగా చైర్మన్‌గా బీఆర్ఎస్ నుండి లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డిని ఎన్నుకున్నారు. కాగా వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ నుండి సిరిగినేని బాబురావు ఉన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు గెలుపొందడంతో అవిశ్వాసం పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో నలుగురు డైరెక్టర్లు బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో చేరడంతో ఈజీగా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దక్కించుకునే అవకాశం ఉంది. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ కోసం ఇద్దరు పోటీ పడుతున్నారు వైస్ చైర్మన్ బాబురావు డైరెక్టర్ కన్నెబోయిన కుమారస్వామి యాదవ్ పోటీ పడుతున్నారు.



ప్రభుత్వ హామీలను నిష్పక్షపాతంగా అమలు చేస్తాం : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ ప్రాధాన్యతలు, వాగ్దానాల అమలు, పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం, అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమం వంటి అంశాలను ప్రజలకు చేరవేసే కార్యక్రమం లో భాగంగా మంగళవారం ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పోలీస్ అధికారులచే తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఆర్థిక సాధికారత ద్వారా సామాజిక న్యాయాన్ని నిర్ధారించడం, ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి, పేద, బడుగు బలహీన వర్గాలకు సుపరిపాలన ఫలాలను పంచి "ప్రజా పాలన" అందించాలని వాటి అమలుకు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను నిష్పక్షపాతంగా అమలు చేస్తామని ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల నిర్వహణ పై జిల్లా పోలిస్ అధికారులతో చర్చించినట్టు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు హామీల అమలుపై ఇచ్చిన నిర్దేశాలను జిల్లా పోలీస్ అధికారులకు వివరించినట్టు చెప్పారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో అమలయ్యేలా ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ములుగు అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సిరి శెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి ములుగు రవీందర్, ములుగు పసర ఏటూరు నాగారం సిఐలు రంజిత్, శంకర్, రాజు కమ్యూనికేషన్ సిఐ రోహిత్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఎస్ఐ లు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు అధికారులకు జాతర విధుల వర్గీకరణ

రాబోయే మేడారం జాతర ఫిబ్రవరి-2024 శాంతియుతంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం జాతర ఏర్పాట్లపై వివిధ కమిటీల వారిగా జిల్లా పోలిస్ యంత్రాంగాన్ని వర్గీకరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా పార్కింగ్ స్థలాలు, రోడ్డు పనుల పునరుద్ధరణ, కల్వర్టుల పటిష్టత, బందోబస్తు స్కీం , సెక్టర్ల వారీగా బారికేడింగ్, సరిపడా కమ్యూనికేషన్ పరికరాలు, సీసీటీవీ నిఘా, మెస్ పాయింట్లు, కొత్త హెూల్డింగ్ ప్రాంతాలను గుర్తించడం, వివిధ విభాగాలతో సమన్వయం, ఆకస్మిక ప్రణాళికలు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఒక్కో అధికారికి విధులను వర్గీకరించడం జరిగిందని, వచ్చే మేడారం జాతరలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా పటిష్ట ప్రణాళికతో ముందుకెళ్తామని అన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి సహకారంతో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి ములుగు రవీందర్,సిఐ లు రంజిత్ కుమార్, శంకర్, రాజు, సిఐ కమ్యూనికేషన్స్ రోహిత్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ వెంకటనారాయణ, ఇతర ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ఉద్యోగుల పాత్రే కీలకం

- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని, ప్రజా పాలనలో ఉద్యోగుల పాత్రే కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు నియోజక వర్గం కొత్త గూడ,గంగారాం మండలాలకు చెందిన ఆదివాసి సంక్షేమ సాంస్కతిక సేవా సంఘం పట్టణ కమిటీ నర్సంపేట ప్రభుత్వ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంతకు ముందు మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా వచ్చిన సందర్భంగా ఉద్యోగులు ఘనంగా సన్మానించి శాలువా తో సత్కరించారు. నేను మీ ఇంటి ఆడబిడ్డను మీరు నన్ను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్యే గా ఈ రోజు మంత్రిగా పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించినట్టు చెప్పారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ ప్రాంత అభివద్ధికి కట్టుబడి పని చేస్తానని అన్నారు. ఈ ఆత్మీయ సన్మానం కార్యక్రమం ద్వారా అందరిని కలిసే అవకాశం కల్పించిన ఆదివాసి సంక్షేమ సాంస్కతిక సేవా సంఘం(నర్సంపేట)కు ధన్యవాదాలు తెలిపారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం...

- జనవరి నుండి కల్యాణ లక్ష్మితో తులం బంగారం అందిస్తాం
- ప్రజా పాలనలో సమస్యలు పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తంలోని ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, జనవరి నుండి కల్యాణ లక్ష్మి లక్ష్మిలో తులం బంగారం కూడా అందిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28 నుండి జనవరి ఆరో తేదీ వరకు జరిగే ప్రజా పాలన లో దరఖాస్తు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి మండలానికి చెందిన 86మందికి కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చామని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపే రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఆరోగ్యశ్రీలో పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీలలో కీలకమైన రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీని తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పేద ప్రజల అభివద్ధి ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండి స్వయంగా దరఖాస్తులు తీసుకొని జిల్లాస్థాయిలో పరిష్కారానికి కషి చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో కానీ సమస్యలను సైతం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్‌గౌడ్, తొట్ల సంపత్, చల్ల రేణుక, కురిమిళ్ళ రజిత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



హోంగార్డుల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

హెూంగార్డుల జిల్లా నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో హెూంగార్డు ల జిల్లా అధ్యక్షుడిగా రావుల మొగిలి, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి శంకర్, మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బి తిరుపతి, సహాయ కార్యదర్శిగా సీతారాంనాయక్, చందు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో హెూంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతామని తెలిపారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డులు ఎర్రం కిరణ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా నంగావత్ భాస్కర్‌నాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి



బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ శివ నాయక్ గారి ఆదేశాల మేరకు బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నంగావత్ భాస్కర్ నాయక్ నూ ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ శివ నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు తండా గ్రామానికి చెందిన నంగావత్ భాస్కర్ నాయక్ లంబాడిలా సమస్యలపై , విద్యార్థి సమస్యలపై చురుగ్గా పోరాడుతున్నందున ఈ పదవి అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ బంజారా హక్కులకై తమ వంతు కషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.

అంతరాలు లేని సమాజమే ధ్యేయం

- పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా
- సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



దేశ సంపద అభివద్ధి ఫలాలు ప్రజలందరికీ చెందాలని, అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని జయశంకర్ భూపాలపల్లి సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం సిపిఐ 99 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటీయూసీ కొమురయ్య భవనంలో సిపిఐ ఆవిర్భావ సందర్భంగా అరుణ పథకాన్ని సిపిఐ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశానికి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. దేశ ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందాలని సుదీర్ఘ కాలంగా పోరాటాల నిర్వహిస్తూ పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సీపీఐదేనని కొనియాడారు. సీపీఐ సమా సమాజ స్థాపన కోసం అంతరాలు లేని నవ సమాజ నిర్మాణం కోసం ౧ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్టిందని, దేశవ్యాప్తంగా దున్నేవానికి భూమి కావాలని భూ పోరాటాలు నడిపి పేదలకు లక్షలాది ఎకరాలు భూమి పంచిందని అన్నారు. కుల,మత తత్వానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి కోసం దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం వెట్టిచాకిరి బానిసత్వం వ్యతిరేకంగా దొరల గడీల నుండి 3వేల గ్రామాలను విముక్తి చేసి 10లక్షల ఎకరాలను పేదలకు పంచి 4,500మంది సీపీఐ నాయకులు కార్యకర్తలు రక్త తర్పణం చేసారని అన్నారు. జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ నగర్ లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించుటకు కషి చేయాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం విద్య వైద్యం అందించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా అపరిస్కతంగా ఉన్న సమస్యలపై రాబోయే రోజుల్లో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా సమితి నాయకులు మోట పలుకుల రమేష్, కొరిమి సుగుణ, క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, వెంకటేష్, పొన్నగంటి లావణ్య, పీక రవి, గోలి లావణ్య, రాసపల్లి భద్రయ్య, వనిత, యాకోబ్ పాషా, సాబీర్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



గుంజేడు ముసలమ్మ ఆలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ములుగు



ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ఆలయంలో పంచాయితీ రాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం గుంజేడు నుండి చిట్యాల గడ్డ వరకు రూ.1.92 కోట్లతో బీటీ రోడ్డు పనులను మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం గుంజేడు ఆలయ అవరణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అంకిత్, ఐటీడీఏ ఈఈతో పాటు జెడ్పీటీసీలు ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

సొసైటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ పార్టీకి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్లు నలుగురు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో చేరారు. గణపురం మండల పీఏసీఎస్ మెంబర్స్ గుర్రం సురేష్‌గౌడ్, రామంచ చంద్రయ్య, రామ్ సింగ్‌నాయక్, ఆవుల రాజమ్మ, రాజయ్యలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పార్టీలోకి ఆహ్వానించారు



జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షులుగా రమేష్

నవతెలంగాణ-చిట్యాల

జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఉయ్యాల రమేష్ నియమించినట్లు మంగళవారం రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ మొగుళ్ళ భద్రయ్య ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అనుకున్నట్లు తెలిపారు. జనరల్ సెక్రెటరీగా ములుగురి రాకేష్ ను నియమించినట్లు తెలిపారు. తమ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంను సందర్శించిన వైద్యారోగ్యశాఖ కమినర్ కటుంబీకులు



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంను మంగళవారం వైద్యారోగ్యశాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ కుటుంబ సభ్యులు మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా వారికి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి అభిషేకం చేశారు. అమ్మవారి ఆలయం లో దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, ఆలయ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

28 నుంచి 'ప్రజాపాలన'

- 10రోజుల పాటు అమలుకు శ్రీకారం
- ఆరు గ్యారంటీలపై దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు/

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత సరికొత్త నిర్ణయాలతో ముందుకు సాగుతోంది. ప్రభుత్వ పరిపాలనను ప్రజలవద్దకే తీసుకపోయేలా అడుగులు వేస్తోంది. ప్రజాపరిపాలన పేరుతో పది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 28న కార్యక్రమానికి అంకుర్పారణ జరగనుంది. వచ్చే నెల 6 వరకు ప్రజాపాలన పేరుతో గ్రామపంచాయతీల్లోనే మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు, చేయూత పథకం(ఆరు గ్యారంటీల) దరఖాస్తులు స్వీకరించనుంది. పరిపాలనను గ్రామస్థాయిలో తీసుకెళ్లడం తోపాటు, సమస్యల పరిష్కారానికి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. కలెక్టర్ నేతత్వంలో ప్రత్యేక యంత్రాంగం గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి ప్రజలు సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కరించాలానేది ప్రధాన ఉద్దేశ్యం. ఇటీవల హైదరాబాద్‌లో కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సీపీలు,ఎస్పీలతో నిర్వహించిన సదస్సులో జిల్లా, మండల, గ్రామస్థాయిలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ప్రజాపాలన వేదిక దిక్సుచిగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామస్థాయిలో విద్య, వైద్యం, భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపాలని అధికారులకు దిశ,నిర్దేశం చేసింది. తొలుత పది రోజుల పాటు గ్రామస్థాయిలో పరిపాలన పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఆ తరువాత వారానికి రెండు రోజులు లేదా నెలలో కొన్ని రోజులు నిర్వహించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జిల్లా కలెక్టర్ నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజల గోడు విని అక్కడికక్కడే ఉత్తర్వులు జారీ చేసేలా ఈ కార్యక్రమం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అధికారులు ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక గ్రామంలో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరో గ్రామంలో సభలు నిర్వహిస్తారు.ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను ఈ గ్రామ సభల్లో స్వీకరించి రసీదులు ఇవ్వనున్నారు.దరఖాస్తులు నింపడానికి ఇబ్బందులు లేకుండా గ్రామాల్లో ప్రజలకు ముందే దరఖాస్తు పారాలు అందించనున్నారు.ఆరు గ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయ డమే లక్ష్యంగా ప్రజాపరిపాలన ఉండేలా అధికార యంత్రం గాన్ని రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణకు సంబంధించి ముందుగానే 27 నుంచి ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి 28 నుండి జరగబోవు గ్రామసభలలో దరఖాస్తులతోపాటు కావాలసిన డాక్యుమెంట్ వివారాలు సేకరించేందుకు మహదేవపూర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సిద్ధమయ్యారు. ప్రత్యేక గ్రామసభకు సర్పంచ్ అధ్యక్షతన పాలకవర్గ సభ్యుడు ఎంపిటిసి, జడ్పిటిసి కో ఆప్షన్ సభ్యులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు, యూత్ గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు అందరికీ గ్రామ సభలకు హాజరు కానున్నారు. జనవరి 6 వరకు ప్రభుత్వ గ్యారెంటీ సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయా శాఖల అధికారులు ప్రజలను కోరారు.

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గ్యారెంటీ పథకాలలో భాగంగా ప్రజా పాలనకు ఈనెల 28 నుండ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో మండలంలోని పంచాయతీల వారీగా ప్రత్యేక అధికారులను కేటాయించారు. ఈ మేరకు మండలంలోని 18గ్రామ పంచాయతీలకు సంబంధించి పంచాయతీల వారీగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను కేటాయించారు. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే దిశగా ముందడుగు పడుతున్నట్లు తెలుస్తోంది.



తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- దత్తాత్రేయ పూజలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు పండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆకాంక్షించారు. మంగళవారం కాటారం మండలంలోని దుద్దిళ్ల స్వగ్రామం ధన్వాడలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు కుటుంబ సభ్యులు నిర్మించిన దత్తాత్రేయుడు దేవాలయంలో దత్త నవరాత్రుల ముగింపులో ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం దుద్దిళ్ళ శ్రీపాదరావు కుటుంబ సభ్యులు స్వయంగా నిర్మించిన దత్తాత్రేయ దేవాలయంలో దత్త నవరాత్రుల ముగింపు పూజలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాగపూర్‌లో 28వ తేదీన జరిగే కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో ఆదిలాబాద్ జరిగిన సమావేశంలో పాల్గొని అర్ధరాత్రి కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి శ్రీధర్ బాబు, ఆయన సతీమణి శైలజ రామయ్య అయ్యర్ పాల్గొన్నారు. మంత్రితోపాటు ఆయన సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబు కుటుంబ సభ్యులు, భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో దత్త జయంతి

పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం దత్త జయంతి వేడుకల నువ్వు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జునగౌడ్, గణప సముద్రం మత్స్య శాఖ చైర్మన్ మునిగాల రమేష్ ముదిరాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరుముల్ల ఎల్ల స్వామి, వార్డు సభ్యులు ఓదాకర్, మండల నాయకులు తిక్క సంపత్, పోశాల మహేష్, నేరెళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతి సందర్భంగా ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ,ప్రశాంత్ శర్మ, ఫని శర్మ ముఖ్య అర్చకుల ఆధ్వర్యంలో వేద పండితులు అర్చక స్వాములు మంగళవారం ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ మహేష్ గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవల్లి మమత నాగరాజు, ఆలయ ధర్మకర్తలు కామిడి రామ్ రెడ్డి, అడప సమ్మయ్య, శ్యామ్ సుందర్, కుంభం పద్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



ఘనంగా దత్త జయంతి

ప్రత్యేక పూజలు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సిఐ దేవేందర్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

షిరిడి సాయి ఆలయంలో దత్త జయంతి సందర్భంగా మంగళవారం ఆలయ అర్చకులు సుదర్శన స్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు మెరుగు సత్యం ఉపాధ్యక్షుడు బచ్చు సతీష్ ప్రధాన కార్యదర్శి ఖాతా యాదగిరి కోశాధికారి గాడి చర్ల రాజశేఖర్ ల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప స్వాములు శివ స్వాములు భవాని స్వాములు భక్తులు మహిళలకు ప్రత్యేక అన్నదాన ఏర్పాట్లను నిర్వహించారు.

సిఐ దేవేందర్ ప్రత్యేక పూజలు

వరంగల్ టాస్క్ ఫోర్స్ సిఐ దేవేందర్ సతీమణితో దత్త జయంతి పూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షిరిడి సాయి ఉత్సవిగ్రహాన్ని సాయంత్రం వేళ శుభయమానంగా పురవీధుల్లో ఊరేగింపు చేశారు.

జెండా గద్దెను కూల్చడంలో నాకు సంబంధం లేదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని హనుమాన్ సెంటర్‌లో ఉన్న ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను కూల్చదాంతో తనకు ఎలాంటి సంబంధం లేదని కుంట సది మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో శ్రీ అంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పనులు నిర్వహించడానికి, ఇసుక పోసేందుకు గద్దె అడ్డంగా ఉందని, పక్కకు మళ్ళీ నిర్మాణం చేస్తామని గ్రామంలోని పలువురు అయ్యప్ప స్వాములు అందరూ కలసి తొలగించిన క్రమంలో తాను మాత్రమే గద్దె కుల్చినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొనడం బాధాకరమన్నారు. ఆయన వెంట పలువురు అయ్యప్ప స్వాములు ఉన్నారు.

తెలంగాణ ప్రజా సేన ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ ప్రజా సేన ఆధ్వర్యంలో ములుగు మండలంలో నీ పెగడపల్లి గ్రామంలో మందపల్లి లక్ష్మి ఇటివల మరణించగా మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ ములుగు జిల్లా నాయకులు ల్యా దల్ల అశోక్, జన్ను రఘు, రాజు, చంద్రయ్య సంపత్ తోట, చింత సురేష్, ల్యా ద ల్లా రఘు, తదితరులు పాల్గొన్నారు.



చుక్కల దుప్పిని వేటాడిన కేసులో ఐదుగురి పై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

చుక్కల దుప్పిని వేటాడి చంపిన కేసులో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీరామ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని పస్రాలో లింగాల రేంజ్ పరిధిలో దుప్పి మాంసం లభించిందన్న వార్త దావనంల వ్యాపించడంతో సంబంధిత అధికారులను వివరణ కోరగా స్పందించిన శ్రీరామ్ కుమార్ వివరాలు అందించారు. బోటి లింగాల గ్రామంలో చాపల అశోక్ వద్ద చుక్కల దుప్పి మాంసం లభించక అశోక్ మిగతా వివరాలు అందించడంతో సంబంధించిన మిగతా సభ్యులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. దుప్పి మాంసం వేటకు సంబంధించిన పరికరాలను వారి నుండి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆదినారాయణ, బీట్ ఆఫీసర్లు సందీప్, శివాజీ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. రిపీట్ కాకుండా దొరికిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్

నవతెలంగాణ - ములుగు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ధాన్యం ఏలాంటి తరపు లేకుండా దొడ్డు ధాన్యం రూ, 2200 రూపాయలు ప్రభుత్వం అందించడం, అలాగే సన్న ధాన్యాన్ని బయట క్వింటాలుకు రూ.3000 వరకు కొనుగోలు చేయడం హర్షణీయమని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం కిసాన్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ములుగు నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా రైతు పండించిన పంటను తరుగు పేరుతో దోచుకుంటున్న గత ప్రభుత్వాల నియంత పాలన కూల్చి, తరుగు లేకుండా సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ, 2200 రూపాయలు చెల్లించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టడం, అధికారంలోకి వచ్చిన నెల రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చేసిన కృషి కి గాను వారి చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటను అమ్ముకోలెని దీన స్థితిలో ఉన్నారని, క్వింట పెట్టిన వడ్లను రవాణా చేయడానికి కూడా వాహనాల సమస్య ఉండేదని, వాహనానికి పదివేల రూపాయలు రైతులు చెల్లిస్తేనే రవాణా సౌకర్యం ఉండేదని, అలాగే రైతు పండించిన పంటను తరుగు పేరుతో దళారులు దోచుకునే వారని అన్నారు. రైతు పండించిన పంటను అమ్మలెని స్థితిలో ఉన్న రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాకుండానే తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతుల పాలిట దైవంలా మారారని అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో ధాన్యం అమ్మడానికి తరుగు పేరుతో క్వింటాలుకు 10 కిలోల వరకు దోచుకునేవారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తరుగు లేకుండా క్వింటాలుకు రూ, 2200 చెల్లిస్తుండగా, అలాగే బయట కూడా రూ, 3000 రూపాయలకు కూడా కొనుగోలు చేస్తుండడం హర్షణీయం అని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతుల ప్రధాన సమస్యను తొలగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కునూర్ అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మూసిన పెల్లి కుమార్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి శ్యాం, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి రామకష్ణరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి చక్రం రాజు, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడు కర్నే రతన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బొడుగ బిక్షపతి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేముల వేణు, గౌడ్ రైతులు పోతిరెడ్డి రాజు, బోళ్ల కనకయ్య, పోతిరెడ్డి సంజీవ, జక్కుల రవి, మైనాల సారయ్య, గంజి కుమార్, వేల్పుల రాజేషు, బొడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు.



తరుగు లేని ధాన్యం కొనుగోలు పట్ల రైతుల హర్షం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఏమాత్రం తరుగు లేకుండా కొనుగోలు జరుగుతుండడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు తెలిపారు. మండల కేంద్రంలోని జీసీసీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను పరిశీలించామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం నెలల తరబడి కల్లాలోని ఉండిపోవడం వర్షాలకు తడిసి మొలకలు వచ్చిన కొనుగోలు కాకపోవడం తీరా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని క్వింటాకు 10 కిలోలు చొప్పున తరుగుతో కొనుగోలు జరిగేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే మార్పులు వచ్చాయన్నారు. ఏలాంటి తరుగు లేకుండా వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్టే కొనుగోలు చేస్తామనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఖలీల్ ఖాన్, గుడ్ల దేవేందర్, ముక్కెర లాలయ్య, వావిలాల ఎల్లయ్య, వావిలాల నరసింగరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ఎండి గౌస్, తాళ్లపల్లి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీని ఆదరించి అధిక మెజారిటీతో గెలిపించాలి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్తన్న పాత్ర కీలకం
- ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



నేడు జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టియుసి) గడియారం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఐఎన్‌టియుసి శక్తి సామర్థ్యాలను గ్రహించిన వివిధ సంఘాలకు చెందిన అనేక మంది కార్యకర్తలు, లీడర్లు ఎమ్మెల్యే సత్తన్న సమక్షంలో సంఘంలో చేరగా, వారిని కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఐఎన్టీయూసీ గెలుపునకు ఎమ్మెల్యే శాయా శక్తులా కషి చేస్తున్నారని, సింగరేణి వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అండదండలతో, సంఘం అధినాయకత్వం, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సూచనల మేరకు 6 గ్యారంటీల మేనిఫెస్టోతో కార్పొరేట్ స్థాయిలో గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసి జెండా ఎగరేయడం ఖాయమని అన్నారు.

ఐఎన్టీయూసీ మేనిఫెస్టో లోని ఆరు గ్యారెంటీలైన ఇన్కమ్ టాక్స్, పెర్క్స్ అలవెన్స్ రియంబర్స్మెంట్, కార్మికుల సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం, వడ్డీ లేని 20 లక్షల రూపాయల రుణం, సింగరేణి భవిష్యత్తు నిమిత్తం కొత్త బొగ్గు బావుల తవ్వకాలు చేపట్టడం, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ లో భాగంగా విధుల్లో చేరే మహిళలకు అండర్ గ్రౌండ్ దిగకుండా అర్హత దగ్గర సర్ఫేస్ ఉద్యోగాలకు కషి, కార్మికుల మారుపేర్ల క్రమబద్ధీకరణ, సింగరేణి ఏరియా ఆసుపత్రులలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం, వైద్య పరికరాల అమరిక తదితర అంశాలను ఐఎన్‌టియుసి గెలిచాక పక్కాగా అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. సింగరేణి ప్రైవేటీకరణ తెలుపుదల చేయాలన్నా, కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కావాలన్నా ఐఎన్‌టియుసి గెలుపు తప్పనిసరి అన్నారు. తద్వారా 33,000మంది కాంట్రాక్ట్ కార్మికులు లబ్ధి పొందుతారని, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి పర్యటనకు వచ్చినప్పుడు కేటీకే-1 ఇంక్లైన్‌లో కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన భరోసాని గుర్తు చేశారు. కార్మికులు అందరూ విజ్ఞతతో ఆలోచించి ఐఎన్‌టియుసి గడియారం గుర్తుపై ఓటు వేసి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు రత్నం సమ్మిరెడ్డి , మెతుకుపల్లి సమ్మిరెడ్డి ,కే .రాజిరెడ్డి, అడిగోప్పుల సమ్మయ్య గాజ సాంబయ్య, కంకణాల శ్రీనివాసరెడ్డి, కొచ్చర్ల రవి, చీకటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో తిరుమల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు లంక రాజేశ్వర్‌రావు శర్మ వెంకటరమణ శర్మ కిషన్ శర్మ మంత్ర పఠనం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ అశోక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సేవ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ టీటీడీ ధర్మచార్యులు ఇలపంటి రాఘవేంద్రరాజు సేవ కమిటీ సభ్యులు ఆకుల దామోదర్, బెనికి రాజు, గాజ రమేష్, సింగం రాజవిరు, జీడీ శివుడు, కురిమిళ్ల తిరుపతి, గందే శ్రీను, కన్న రాజన్న, మిల్ కాంతారావు, సాంబశివుడు గుప్తాతదితరులు పాల్గొన్నారు.

మహా మండల పడిపూజ... అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే సత్తన్న

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



అయ్యప్ప మహా మండల పడిపూజను మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చతురూప అయ్యప్ప ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కొదురు పాక కృష్ణమాచారి, ఆలయ కమిటీ అధ్యక్షుడు లట్ట రాజబాబు, మాజీ అధ్యక్షుడు బండారి రమేశ్ ల నేతత్వంలో కన్నుల పండుగగా పడిపూజను నిర్వహించారు. పడి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పడి వెలిగించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వాముల భజన బృందం భక్తి గీతాలతో మార్మోగింది. అధిక సంఖ్యలో భక్తులు, పరిసర ప్రాంతాల అయ్యప్ప స్వాములు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తుల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సురభి కుటీర స్వాములు అయ్యప్పలకు భక్తిశ్రద్ధలతో సేవ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దానగుణం, సేవగుణం కలిగి ఉండాలన్నారు. అనాధలకు , అన్నార్థులకు సహాయం చేయాలని అన్నారు. భూపాల పల్లి ప్రాంతం ఇసుక, బొగ్గు, కరెంటు లతో విలసిల్లుతున్న నేపథ్యంలో వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని అధికారులతో చర్చించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తారని అన్నారు. ధూప దీప నైవేద్యాల కింద ఆలయ పూజారులకు జీతాలు ఇప్పించేలా కృషి చేస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్ తో చర్చించి డీఎంఎఫ్టీ నిధులతో ఆలయ వంట శాలకు, గోశాల నిర్మాణానికి నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతగా ఐదు సంవత్సరాల పాటు సేవకుడిలా నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గురుస్వాముల తో పాటు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల మహేందర్ స్వామి, సీనియర్ స్వామి సురిమిళ్ల శ్రీనివాస్ , కొండపాక రాజేష్ స్వామి, గూడూరు నరేందర్ రెడ్డి స్వామి, బండ బాపు స్వామి, రత్నం సమ్మిరెడ్డి స్వామి, పంతాటి రామన్న తదితరులు పాల్గొన్నారు.